

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 28 జనవరి 2026

పేజీలు 15


రికార్డుల్లో కనిపించని లెక్కలు

అవినీతి వలయంలో ధర్మవరం ఎన్జీవో

A.P N.G.G OFFICER'S ASSOCIATION DHARMAVARAM.
ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ & గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ధర్మవరం.-515671

## 'పే'కాట ద్వారా వచ్చిన సొమ్ము
# ఏమైనట్లో?

# రూ.40 లక్షల పైగా సొమ్ము స్వాహా



అవినీతి లెక్కలు తేల్చని, నోరు మీద పని జిల్లా ఎన్జీవో అసోసియేషన్

కూటమి ప్రభుత్వం రాకతో మితిమీరిన ట్రెజరీ నియంత ఆగడాలు

03 పేజీలో




శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్జీవోంను తన అధికార అండబలంతో నిర్బంధం గా స్వాధీనం చేసుకుని అంతా తానై వ్యవహరిస్తున్నట్లు పలువురు ఉద్యోగులు చెప్పాలని ఉన్న ఆ విషయం తెలిస్తే ఎక్కడ భౌతిక దాడులకు దిగుతాడు అన్న భయం కూడా ఆ ఉద్యోగుల్లో ఏర్పడడం గమనార్హం. ధర్మవరంలో ట్రెజరీ నియంత హిట్లర్‌ను తనదన్నేలా

**దురుసు ప్రవర్తన అధికార కూటమి ప్రభుత్వం బలం ఇంకోవైపు ఎన్జీవో అసోసియేషన్ తోడు కావడంతో ట్రెజరీ నియంత అసాంఘిక కార్యకలాపాలు దౌర్జన్యాలు బెదిరింపులకు సాటి ఉద్యోగులే కాదు బయట వ్యక్తులు వణికిపోయే పరిస్థితి ధర్మవరం పట్టణంలో చోటుచేసుకుంటుంది. నేనేమి చేసిన ప్రశ్నించే దమ్ము ధైర్యం ఎవరికి ఉందనుకున్నారో ఏమో.. పలువురు ఉద్యోగులపై చేయి చేసుకోవడం భౌతిక దాడులకు పాల్పడడం ట్రెజరీ నియంత కు పరిపాటిగా మారిందన్న విమర్శలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఎవరైనా ఇదేం పద్ధతి అని ప్రశ్నిస్తే నేనెవరో తెలుసా?.. నా గతం ఏంటో తెలుసుకో.. అంతకు నా గురించి తెలుసుకునే మాట్లాడుతున్నావా? అంటూ బెదిరింపులకు దిగుతూ దాడులకు పాల్పడే పరిస్థితి ధర్మవరంలో నెలకొంటోంది.**

---

కళ్యాణదుర్గం మేజర్ న్యూస్

నియోజకవర్గ అభివృద్ధి చేయకుండా మాపై తప్పుడు ప్రచారం చేయడం విడ్డూరం.. బీటీపీ పనులను పూర్తి చేసి నియోజకవర్గ రైతులకు నీళ్లు ఇవ్వాలి..

## ప్రభుత్వం రైతులకు
# ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు..



రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ చంద్రబాబు ఆపారు...

మాజీ ఎంపీ తలారి రంగయ్య

గత ప్రభుత్వంలో రూ.250 కోట్లు మంజూరు చేశాం.ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం...

పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్ కు దక్కుతుంది.. అధ్యక్షులు అనంత

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మాజీ ఎంపీ తలారి రంగయ్య ప్రభుత్వంపై మండిపడ్డారు. పట్టణంలోని శ్రీనివాస కళ్యాణమంటపంలో గ్రామ, వార్డు స్థాయి నియమకాలతో పాటు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా జడ్పీ చైర్పర్సన్ గిరిజమ్మ, మాజీ మంత్రి శైలజనాథ్, జిల్లా పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మహేందర్ రెడ్డి, సిఈసి సభ్యులు ఉమామహేశ్వర నాయుడు, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ...



04

---

## ఆసుపత్రిలో తప్పిన పెను ప్రమాదం

చెడిపోయిన నెబలైజర్ పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం

ఒక్కసారిగా వ్యాపించిన పొగలు

భయభ్రాంతులకు గురైన రోగులు..




08

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దౌర్భాగ్యం..

---

ప్రసవం కోసం ఆస్పత్రికి వస్తే కాటికి పంపారు

వైద్యుల నిర్లక్ష్యంతో తల్లిబిడ్డ మృతి.. కుటుంబంలో తీవ్ర విషాదం

పద్మావతి ఆస్పత్రిని సీజ్ చేయాలని సీపీఐ నాయకులు రాస్తారోకో




పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన వైద్యాధికారి మారుతీప్రసాద్

గతంలోకూడా ఆస్పత్రిలో పలువురు తల్లి, బిడ్డల మృతి.. అయినా పట్టించుకోని ప్రభుత్వ ఉన్నతాధికారులు




## కదిరిలో
# దారుణం..

**అమ్మతనం కోసం ఆరాటపడిన ఆ మహిళ 9రోజుల ముందే ప్రసవం కోసం ఆస్పత్రికి చేరింది. కానీ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా తల్లీమాచిరెడ్డి హరిణి (28),నవజాత శిశువు(పాప) మృత్యుఒడిలోకి చేరిన సంఘటన వారి కుటుంబాన్ని కలిచి వేసింది. ఏడాది క్రితమే హరిణికి వివాహమైంది.**

వివరాలు ఇలావున్నాయి

కదిరి, మేజర్‌న్యూస్ : ఎన్‌పీకుంట మండలం జౌకుల గ్రామానికి చెందిన ఓబుళరెడ్డి,హరిణి దంపతులు..ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. హరిణి గర్భవతి కావడంతో ఉద్యోగంమానేసి జౌకుల గ్రామంలో ఉంటోంది. నెలలు నిండడంతో సుఖప్రసవం కోసం వారంరోజుల క్రితం కదిరి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పద్మావతి ప్రైవేటు ఆస్పత్రిచేరింది. మంగళవారం ఉదయం 5.30 గంటల సమయంలో మహిళకు పురిటి నొప్పులు రావడంతో డాక్టర్ మారుతీప్రసాద్ పరీక్షించి, సహజ కాన్పుద్వారా బిడ్డను బయటకు తీయగా, అప్పటికే బిడ్డ చనిపోయింది. అరగంట తర్వాత హరిణికి ఆయాసం ఎక్కువ కావడంతో కోలుకోలేక మృతి చెందింది. కాన్పుకోసం ఆస్పత్రికి వస్తే.. వైద్యుడి నిర్లక్ష్యం కారణంగా తల్లీబిడ్డను డాక్టర్ కాటికి పంపారని మృతురాలి బంధువులు విలపించారు. తల్లిబిడ్డ మృతిచెందిన విషయం తెలుసుకొన్న మృతురాలి బంధువులు పద్మావతి ఆస్పత్రికి భారీగాచేరుకొన్నారు.

మిగతా 2లో

## అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలం లో ని హొ స గుడ్డం గ్రామం లో కొనుక్కుప్ప రోడ్ కు వెళ్లే దారిలో ఇళ్ళు ముందు మురుగు నిలిచి అస్తవ్యస్తంగా తయారయింది... మురుగు నీరు ప్రధాన రహదారిలో ఇళ్ల మధ్య ఉండడంతో దోమల బెడదతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. పలుమార్లు అధికారుల కు విన్నవించిన పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగును తొలగించి దోమల బెడదా నుంచి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



నార్పల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని స్థానిక ఎంపీడీఓ మమతా దేవి , డిప్యూటీ ఎమ్మార్వో ప్రకాష్ రావు, మేజర్ పంచాయితీ కార్యదర్శి గట్టు శ్యామల, ఎంపీపీ బూసగాని నాగేశ్వరరావు తదితర ప్రభుత్వ కార్యాయాలలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరిం చడం జరిగింది. మండల అధికారులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు అధికారులకు వారిదిగా నిలుస్తుందని తెలిపారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో శేషారెడ్డి, ఆర్ ఐ మంజుల, సీనియర్ అసిస్టెంట్ మైనుద్దీన్, పెన్నయ్య, గౌసియా, శివయ్య, శంకర్ యాదవ్, మండల నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాణాలు పాటించండి...

### మీ విలువైన ప్రాణాలను కాపాడుకోండి

**నిర్లక్ష్యం వద్దు ప్రాణం ముద్దు పోస్టర్ల ఆవిష్కరణలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి**




డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా, రోడ్డు నియమ నిబంధనలు పాటించి మీ విలువైన ప్రాణాలు కాపాడు కోండి అంటూ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి వాహనదారులకు సూచించారు.. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో "నిర్లక్ష్యం వద్దు ప్రాణం ముద్దు" పోస్టర్లను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా పోస్టర్లపై త్రిబుల్ రైడింగ్ వద్దు, ప్రాణం ముద్దు, చరవాణి వద్దు, పలు పోస్టర్లను ఆయన ఎంపీడీవో దాసనాయక్, మెడికల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు... ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బీరుగుడా తిప్పేస్వామి, వన్నారుస్వామి, నీలాప్ప, ఉపాధ్యాయుడు నాగరాజు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యా నగర్ రోడ్డు వైడనింగ్‌లో ఇష్టారాజ్యం

**డి టి ఆర్ లేకుండా ఎస్టిమేషన్ వేయకుండా పనులు**

**కాంట్రాక్టర్ వదిలి వెళ్ళిన వైనం**

**విద్యుత్ శాఖ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం**

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : నగరంలోని సూర్య నగర్ రోడ్డు వైడనింగ్ పనులలో జరిగిన అవినీతి అక్రమాల నేపథ్యంలో మరో కొత్త కోణం బయటికి వచ్చింది. ఇందులో భాగంగా సదరు కాంట్రాక్ట్ దక్కించుకున్న కాంట్రాక్టర్ రోడ్డు వైడనింగ్ పనులలో భాగంగా తప్పనిసరిగా అందుకు సంబంధించిన పోల్స్ తొలగింపు, ట్రాన్స్ఫార్మర్ తొలగింపులకు పూర్తి బాధ్యతలను అతను వహించాలి. రోడ్డు వైడనింగ్ పనులు పూర్తయిన తర్వాత పూర్తిస్థాయిలో దానికి సంబంధించిన ఎస్టిమేషన్ ఆధారంగా చేసుకుని తిరిగి సంబంధిత పోల్స్ తో పాటుగా ట్రాన్స్ఫార్మర్ను తిరిగి అక్కడే ఏర్పాటు చేయాలి. దీనికి సంబంధించి ఎలాంటి ఎస్టిమేషన్ లేకుండా సంబంధిత కాంట్రాక్టర్ కు సంబంధించి అతను ఎలాంటి రుసుము చెల్లించకపోయిన విద్యుత్ శాఖ అధికారులు భారీ అవినీతి అక్రమాలకు పాల్పడి ఎలాంటి ఎస్టిమేషన్ లేకుండా పనులను పూర్తి చేశారని దీంతో వారికి భారీ మొత్తంలో డబ్బులు అందాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. వారికి డబ్బులు అందకపోతే వారు ఎలాంటి ఎస్టిమేషన్ లేకుండా డి టి ఆర్ పూర్తి చేయకుండా పనులను ఎందుకు పూర్తి చేసి తమ అత్యుత్సాహాన్ని ప్రదర్శించారనే అనుమానాలు పెద్ద ఎత్తున వ్యక్తం అవుతున్నాయి. ఇందులో నగరానికి సంబంధించిన విద్యుత్ శాఖ పరిధిలోని కిందిస్థాయి నుంచి పై స్థాయి అధికారి వరకు అందరూ ఎవరికి దొరికినది వారు దోచుకొని దాచుకున్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం గుట్టు చప్పుడు కాకుండా ఉండేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లుగా విమర్శలు ఉన్నాయి.

## రైలు ప్రయాణీకుల

# సమస్యలకు పరిష్కారం లభించేనా..?

**-నేడు రైల్వే డివిజనల్ వినియోగదారుల సమావేశం..**

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ 157వ వినియోగదారుల సమావేశాన్ని రైల్వేశాఖ బుధవారం ఏర్పాటు చేసింది. ఈసందర్భంగా జరిగే సమావేశానికి డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడిఆర్ ఎం సుధాకర్ కీలక విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొం టారు. ఈసమావేశంలో దీర్ఘకాలంగా ప్రయాణీకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభించవచ్చని ప్రయాణీకులు, వినియోగదా రులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా అనంతపురం-గుంతకల్లు మధ్య ప్రతి రోజూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అనంతపురం జిల్లా కేంద్రానికి నిత్యం రాకపోకలు సాగించే విద్యార్థులు,వ్యాపారవర్గాలు, ఆసుపత్రు లకు తమ తమ అనారోగ్య సమస్యలతో ధర్మవరం నుండి అనంతపురం, ఖాదర్ పేట్, వెంక టాంపల్లిల మీదుగా గుంతకల్లుకు వెళ్ళేందుకు సాయంత్రం 06 గంటలకు అనంతపురం నుండి ప్రతి రోజూ పాసింజర్ రైలును నడపాలని ప్రయాణీకులు కోరుతున్నారు. కోవిడ్-19కి ముందు ప్రతిరోజూ తెల్లవారు జామున 04:40 గంటలకు గుంతకల్లు నుంచి కర్నూలు, సాయంత్రం కర్నూ లు నుంచి గుంతక ల్లు మధ్య నడిపిన రైలును కోవిడ్-19 నేపంతో రద్దుచేసిన గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు మధ్య తిరిగిన అప్పటి నంబర్ 77414/15 పాసింజర్ ను, బెంగళూరు కంటోన్మెంట్- విజయవాడ-బెంగళూరు కంటోన్మెంట్ మధ్య తిరిగే అప్పటి నంబర్ 46503/04 రైలు సర్వీసులను తక్షణం పునరుద్ధరిం చాలని, బెళగావి-హైదరాబాద్ మధ్య తిరిగే కొల్హాపూర్ ఎక్స్ ప్రెస్ ను పడమటి గుంతకల్లు-నంచర్ల బైపాస్ లైన్ మీదుగా మళ్లించిన కారణంగా హైదరాబాద్ వెళ్ళే స్థానిక ప్రయాణీకుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈరైలు సర్వీసుల ను గుంతకల్లు జంక్షన్ మీదుగా మళ్లించాలని ప్రయాణీకులు కోరుతున్నారు.




డివిజన్ పరిధిలోని గుంతకల్లు-డోన్ సెక్షన్ లో కీలక జంక్షన్ కేంద్రమైన పెండేకల్లు పత్తికొండ నియోజకవర్గంలో ముఖ్యమైన రైల్వే జంక్షన్. పెండేకల్లు పరిసర గ్రామాల ప్రజలు దాదాపుగా వంద నుంచి 150 మంది వరకు సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు ఉన్నారు. బెంగళూరు, హైదరాబాద్ ల మధ్య నిత్యంరాకపోకలు సాగిస్తున్నారు. కాని రైల్వే అధికారులు మాత్రం కోవిడ్-19 సమయంలో రద్దుచేసిన రైలుసర్వీసులను అనేక రైలు సర్వీసులను ఇప్పటి వరకు పునరుద్ధరించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పత్తికొండ నుండి మద్దికెర రైల్వే స్టేషన్ 21.1 కిలోమీటర్లు ఉండగా,పత్తికొండ నుండి పెండేకల్లు కేవలం 16 కిలోమీటర్లు మాత్రమే కలిగి ఉంది. ఈ నేపథ్యం లో పెండేకల్లు పరిసర గ్రామాలకు చెందిన వారు పెండేకల్లు బెంగళూరు, హైదరాబాద్, చెన్నై ,ముంబై, తదితర ప్రధాన నగరాలకు వెళ్ళేందుకు సౌకర్యంగా కాచిగూడ-యశ్వంతపూర్-కాచిగూడ 17603/04, బెంగళూరు-భువనేశ్వర్-బెంగళూరు మధ్య తిరిగే ప్రశాంతి ఎక్స్ ప్రెస్, కాచిగూడ-తిరుపతి-కాచిగూడ మధ్య తిరిగే వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, కాచిగూడ-చెన్నైఎగ్మోర్-కాచిగూడ రైళ్ళను పెండేకల్లు రైల్వే స్టేషన్ లో నిలపాలని స్థానికులు కోరుతున్నారు. గుంతకల్లు రైల్వే స్టేషన్ భవనంలోని మొదటి అంతస్తులో ఉన్న రిటైరింగ్ రూములు, డార్మిటరీ లకు వెళ్ళేందుకు ప్లాట్ ఫాం నంబర్ 01-07 మధ్య లిఫ్ట్ సౌకర్యం ఉన్నప్పటికీ, రిటైరింగ్ రూములు, డార్మెటరీలకు వెళ్ళేందుకు కనెక్టివిటీ లేనందున గర్భిణీలు,హృద్రోగ వ్యాధిగ్రస్తు లు, అస్థమా, తదితర వ్యాధులుగల పేషేంట్లు, వృద్ధులు, చిన్నారులు తీవ్రఇబ్బ దులు పడుతున్నారు. దూరప్రయాణాలు చేసినవారు లిఫ్టులు,ఎస్కెలేటర్ల సహాయంతో ఒకటవ నంబర్ ప్లాట్ ఫాంలో వచ్చి,మొదటి అంతస్తులోని రిటైరింగ్ రూములు, డార్మిటరీలకు వెళ్ళాలంటే మరీ మెట్ల మార్గం మీదుగా వెళ్ళాల్సిన పరిస్థితి. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున అధికారులు, గుంతకల్లు రైల్వే స్టేషన్ లోని 1వ నంబర్ లో గల లిఫ్ట్ /ఎఫ్ ఓ బి నుండి స్టేషన్ భవనంలోని మొదటి అంతస్తుకు కేవలం 25/30 మీటర్ల పాత్ వే ను నిర్మించాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## కదిరిలో దారుణం..

▸▸ మొదటి పేజీ తరువాయి

డాక్టర్ నిర్లక్ష్యవైఖరికి రెండు ప్రాణాలు బలయ్యాయని మండిపడ్డారు. దీంతో వారి కుటుంబంతో పాటు జౌకుల గ్రామంలో తీవ్రవిషాదం నెలకొంది. ఆస్పత్రి ఎదుట బంధువులు, కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. నిర్లక్ష్యంగా వైద్య సేవలు అందించిన డాక్టర్ మారుతీపప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రి వద్దకు పట్టణ ఎస్ఐ బాబ్‌జాన్,పట్టణ సీఐ డి.వి.నారాయణరెడ్డిలు చేరుకొని మృతురాలి బం ధువులతో మాట్లాడారు. తల్లిబిడ్డకు మృతికి కారణమైన వైద్యాధికారి మారుతీ ప్రసాద్‌ను పోలీసులుఅదుపులోకి తీసుకొని పట్టణపోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**గతంలోనూ తల్లి, బిడ్డల మృతి సంఘటనలు :** పట్టణంలోని పద్మావతి ఆస్పత్రి వైద్యుల వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం కారణంగా తల్లి, బిడ్డ మృతిచెందిన సంఘటనలు చాలానే ఉన్నాయి. పద్మావతి ఆస్పత్రిపై జిల్లా వైద్యశాఖ అధికారులు అప్పుడే స్పందించి వుంటే మళ్లీ ఇలాంటి సంఘటనలు జరిగేవికావు. ప్రభుత్వ ఉన్నతాధికారులకు ముడుపులు ఇవ్వడం..చనిపోయిన వారి కుటుంబాలకు కొంత నగదు ఇచ్చి చేతులు దులుపుకొని మళ్లీ ఆస్పత్రిని కొనసాగించడం ఆ వైద్యులకు అలవాటుగా మారింది. ప్రభుత్వ అధికారులు ఆస్పత్రిపై గతంలోనే చర్యలు తీసుకొనే ఉంటే నేడు హరిణి, బిడ్డ మృత్యువాతపడేవారు కాదన్నది సత్యంగా ఉంది.

**ఆస్పత్రిని సీజ్ చేసి.. వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి..**సీపీఐ నాయకులు రాస్తారోకో తల్లిబిడ్డ మృతికి కారణమైన పద్మావతి ఆస్పత్రిని ప్రభుత్వ జిల్లా వైద్యధికారులు సీజ్ చేయాలని మృతురాలి బంధువులతో కలిసి సీపీఐ నాయకులు ఆస్పత్రి ఎదుట ధర్నా చేపట్టారు. వైద్యాధికారి మారుతీప్రసాద్ గర్భవతి అయిన హరిణిని 9రోజుల పాటు ఆస్పత్రి ఉంచుకొన్నారని, సహజప్రసవం అవుతుందని చెప్పి, నేడు వారి ప్రాణాలు బలికొన్నారని వెంటనే వైద్యాధికారి చర్యలు చేపట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. పద్మావతి ఆస్పత్రి వైద్యుల నిర్యక్ష్యానికి తల్లిబిడ్డ మృతి అని విమర్శించారు. ఆస్పత్రిని సీజ్ చేయాలని లేనిపక్షంలో మరింత మంది ప్రాణాలు పోగొట్టుకోవడం ఖాయమని వారు మండిపడ్డారు. పట్టణంలో మళ్లీ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఆస్పత్రి వెంటనే సీజ్ చేయాలని సీపీఐ నాయకులు కదిరిప్ప, ఆర్‌సీపీ నాయకులు నాగన్న, ఇతర నాయకులు డిమాండ్ చేశారు.

## బెలుగుప్ప పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలం లోని స్థానికజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటలు పోటీలు, సాంస్కృతి కార్యక్రమం నిర్వహించారు అనంతర ం ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ మాట్లాడుతూ గతంలో బెలుగుప్ప పాఠశాలలో చదువుకుని అత్యుత్తమ స్థానానికి ఎదిగిన వ్యక్తి డిప్యూటీ డిఈఓ మల్లారెడ్డి (గుత్తి డివిజన్) అని తెలిపారు. పాఠశాల కమిటీ చైర్మన్ రుద్రయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదివి గ్రామానికి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థి పాటిల్ మల్లారెడ్డి(ఎంఈఓ) గా గత సంవత్సరం నుండి తరగతిలో పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు, హాజరు శాతం ఎక్కువగా ఉన్న , మరియు మంచి ప్రవర్తన గల విద్యార్థులకు, 6 నుంచి 10 వరకు తరగతుల వారీగా ప్రోత్సాహక బహుమతులు అందిస్తు న్నారు. అందులో భాగంగా ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకూ తరగతుల వారీగా ఎఫ్ఎ 3 పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 33 మందికి, మంచి నడవడిక గల 30మందికి, ఆటల పోటీలలో పాల్గొన్న 30 మంది విద్యార్థులకు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న పదిమంది విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, ఉపాధ్యాయులు బి.సరిత మరియు ఉపాధ్యాయుల చేతుల మీదుగాబహుమతులను ప్రదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్న ఎంఈఓ మల్లా రెడ్డికివిద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## ధ్వజారోహణ కార్యక్రమంలో డిఎస్పి

### రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిఎస్పి రవిబాబు



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : పట్టణంలోని పట్టాభి రామస్వామి బ్రహ్మోత్స వాలు సందర్భంగా ధ్వజా రోహణం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎస్పి రవిబాబు పాల్గొన్నారు. అనంతరం డిఎస్పి రవిబాబు, పట్టణ సిఐ హరినాథ్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవిబాబు మాట్లాడుతూ పట్టణంలోని ఎన్నడు లేని విధంగా పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ చైర్మన్ అవినాష్ చౌదరి ఆధ్వర్యంలో జరగడం, ప్రజలు స్వామివారి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అవినాష్ తెలిపినట్లు డిఎస్పి పేర్కొన్నారు. డిఎస్పి రవిబాబుకు ఆలయ కమిటీ చైర్మన్ డిఎస్పిను ఘన సన్మానం వేశారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రజలకు భక్తాదులకు అన్ని సౌకర్యాలను భక్తిశ్రద్ధలతో చేయడం గర్వకారణమని, బ్రహ్మోత్సవాల సందర్భంగా పోలీస్ ప్రొడక్షన్ నిర్వహిస్తామని డిఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ వై పి రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి, సోమశేఖర్, వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## ఒక్క నిర్లక్ష్యం, ఎన్నో ప్రాణాలకు ముప్పు

### రోడ్డు భద్రత పై అవగాహన కల్పించిన... డీఎస్పీ రవిబాబు

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : ఒక్క నిర్లక్ష్యం ఎంతోమంది ప్రాణాలు బలి కావడానికి కారకులు కాకూడదని డీఎస్పీ రవిబాబు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన మాసోత్సవాలు డి.ఎస్.పి రవిబాబు, ఆర్టీవో రమేష్, ఆర్టీసీ డిపో మేనేజర్ రామచంద్ర, పట్టణ సీఐ హరినాథ్,ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా డిఎస్పి రవిబాబు మాట్లాడుతూ.... రోడ్డుపై ప్రయాణిం చే ప్రయాణికులు, ఒక్క క్షణం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకా శాలు ఉంటాయని, రోడ్లపై ప్రయాణిం చేటప్పుడు అప్రమత్తంగా డ్రైవింగ్ ప్రయాణం చేయాలన్నారు. విలువైన ప్రాణాలు కోల్పో తున్న పరిస్థితిని మార్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాలు. ఈ సందర్భంగా అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, విద్యాసంస్థలు, విస్తృత అవగాహన సదస్సు కల్పించాలి. ఈ మాస్ ఉత్సవాల్లో భాగంగా హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ తప్పనిసరి, మద్యం తాగి వాహనాలు నడపరాదు అని అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. ముఖ్యంగా యువత విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులను లక్ష్యంగా పెట్టుకొని అవగాహన ర్యాలీలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, పోస్టల్ ప్రదేశాలు నిర్వహిస్తారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, ప్రతి ఒక్కరు కూడా ఈ నియమాలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు అని డీఎస్పీ స్పష్టం చేశారు.





## మాకు న్యాయం చేసి ఆదుకోండి..

### ఉరుకుంద ఈరన్న స్వామి గుడి పూజారులు, దాతలు వేడుకలు

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : స్వామి పై భక్తితో ఎన్నో సంవత్సరాలుగా పూజలు చేసుకుంటూ బ్రతుకుతున్నామని ఇప్పుడు ఉన్న ఫలంగా తొలగిస్తే ఎక్కడికి వెళ్లాలని ఉరుకుంద ఈరన్న స్వామి గుడి పూజారులు, దాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతకల్లు పట్టణంలోనే ఆచారమ్మ కొట్టాలలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో అర్చకులు, గుడి దాతలు మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్చకురాలు కళ్యాణి మాట్లాడుతూ.. గత 28 సంవత్సరాలుగా దేవాలయంలో తన భర్త మధు పూజలు చేస్తున్నట్లు, గత కొన్ని సంవత్సరాల కిందట తన భర్త చనిపోయాక కూడా పూజా విధానం అలాగే కొనసాగించినట్లు తెలిపారు. గత రెండు నెలల కిందట తన కూతురు వివాహం కోసం ఒక నెల రోజులు వేరే ఊరికి వెళ్లాలని గుంతకల్ మున్సిపాలిటీలో విద్యుత్ విభాగంలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నటువంటి రవి అనే వ్యక్తికి గుడి తాళాలు ఇచ్చి ఒక నెల తర్వాత వస్తానని అప్పుడు తాళాలు ఇవ్వాలని చెప్పి వెళ్లినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు వచ్చి తాళాలు అడుగుతుంటే నీకు ఎటువంటి సంబంధం లేదని గుడి మాది అని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రవి అనే వ్యక్తి ఊరికనే జంజం వేసుకొని పూజలు చేస్తున్నట్లు, ఆ విధంగా ఎవరు వేసుకోరాదని అతను పూజలు చేస్తున్నప్పటినుంచి దేవాలయంలో సరిగా పూజలు జరగడం లేదని తెలిపారు. దేవాలయానికి సంబంధించిన వ్యక్తులు ఉన్నపలంగా తను ఉన్నటువంటి ఇంటిని కూడా కాళీ చేయించారని, ఇప్పుడు ఉండడానికి ఇల్లు లేక అవస్థలు పడుతున్నట్లు కంటతడి పెట్టుకున్నారు. ఇదే జీవనాధారంగా బ్రతుకుతున్నామని ఉన్నఫలంగా వద్దంటే ఎలా బ్రతకాలి, ఎక్కడికి వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ' పే'కాట ద్వారా వచ్చిన సొమ్ము ఏమైనట్లో?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎన్జిఓమ్ ను నడిపిస్తూ పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాల వైపు మళ్ళించారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపు ఏడాదిపైగా ఎన్జీవో ఉన్న పేకాట క్లబ్ గా మార్చి ప్రతిరోజు రూ.10 వేలనుంచి రూ.15 వేల దాకా ఆర్జించేవాడని అందులో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులే పేర్కొంటున్నట్లు సమాచారం. ఈ లెక్కన ప్రతి నెలా రూ.3 లక్షల నుండి రూ 4.50 లక్షల దాకా అక్రమ ఆదాయం సమకూరేదని విశ్వసనీయ సమాచారం.

### ' పే' కాట ద్వారా వచ్చిన అక్రమ సొమ్ము ఏమైనట్లో...

ప్రభుత్వం మారిన తర్వాత ధర్మవరం ఎన్జీవోం పేకాట, మద్యానికి కేరాఫ్ గా మారింది. దాదాపు ఏడాదికి పైగా ఈ కార్యకలాపాలు కొనసాగుతూ వచ్చాయి. గత ఏడాది నవంబర్ 1న ' పే'కాట మద్యానికి నిలయం ధర్మవరం ఎన్జీవోం అనే శీర్షికన నేటి దినపత్రిక ' సూర్య' లో ప్రత్యేక కథనం వెలువడటంతో పేకాట, మద్యానికి బ్రేక్ పడింది. అంటే దాదాపు ఏడాదికి పైగా నిత్యం ఎన్జీవో పేకాటకు నిలయంగా మారింది. రోజు నాలుగు టేబుల్ ఏర్పాటు చేసి ఒక్కో టేబుల్ కు 8 మంది చొప్పున పేకాట ఆడే విధంగా తగిన చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజు నాలుగు టేకు ద్వారా నాలుగు ఆటలు ఆడే పరిస్థితి ఉంటుంది . సెలవు దినాలు వస్తే ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు పేకాట నిరంతరాయంగా కొనసాగేదని తెలుస్తోంది. పేకాట ద్వారా ఇప్పటివరకు రూ. 40 లక్షల పైగానే సాటి ఉద్యోగుల నుంచి మెయింటెనెన్స్ పేరుతో దండుకున్నట్లు సమాచారం. ఇంత భారీగా దోచుకున్న డబ్బులను ఎక్కడ పెట్టారో లెక్కలు తేలడం లేదని తెలుస్తోంది. ఎక్కడ రికార్డుల్లో సైతం ఆ సొమ్ము దరిదాపుల్లో కూడా కనిపించ లేదనేది స్పష్టంగా కనిపిస్తోంది.

### నోరు మెదపని జిల్లా అసోసియేషన్....

ధర్మవరం ఎన్జీవోంలో పేకాట ద్వారా లక్షలాది రూపాయలు వసూలు చేసిన ఆ లెక్కలు ఏమైనాయో జిల్లా అసోసియేషన్ పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ధర్మవరం ఎన్జీవోం లో జరిగిన అవినీతి అవకతవకలపై ప్రత్యేక కథనాలు వస్తున్న వాటిని ప్రశ్నించకపోగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యమేమిటో వారికే తెలియాలి. ట్రెజరీ నియంతకు భయపడి నోరు మీద పని పరిస్థితి ఉందా లేదా మరో కారణం ఏదైనా ఉందా అన్నది అసోసియేషన్ విజ్ఞతకు వదిలేయాలి.

## రీ సర్వే మినహా రెవిన్యూ , జీఎస్డబ్ల్యూఎస్ ద్వారా మిగిలిన పనులకు హాజరవుతామంటూ...

### తహశీల్దార్‌కు వినతి పత్రం అందించిన గ్రామ సర్వేయర్లు



యాడికి, మేజర్ న్యూస్ : రాష్ట్ర గ్రామ సర్వే అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రీ సర్వే5 నిలిపివేయుచునందున అందులో భాగంగా యాడికి మండలంలోని గ్రామ సర్వేయర్లు రీ సర్వే నిలిపివేస్తూ రీ సర్వే మినహా రెవిన్యూ మరియు జీఎస్డబ్ల్యూఎస్ ద్వారా మిగిలిన పనులకు హాజరవుతామంటు యాడికి మండలములోని గ్రామ సర్వేయర్లు మంగళవారం తహశీల్దార్ కు వినతి పత్రము ఇవ్వడం జరిగింది. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో మాతో పాటు రిక్రూట్ అయిన ఇతర విభాగాల ఉద్యోగుల మాదిరిగా 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన గ్రామ సర్వేయర్లకు సమాన పే రోల్ తో కనీస వేతనం రూ.32000లు బేసిక్ పే మంజూరు చేయవలెను. గ్రేడ్-1 పదోన్నతి జిల్లా వారీగా 70% వరకు ప్రమోషన్లు ఇవ్వవలెను. గ్రామ సర్వేయర్ ఉద్యోగ కనీస అర్హత ను ఐటిఐ నుండి డిప్లొమా ఇన్ సివిల్ లేదా బిటెక్ (సివిల్) నకు మార్చాలి. రీసర్వే లో భాగంగా సాంకేతిక పనులు నిర్వహిస్తున్నందున మాకు టెక్నికల్ పే అలవెన్స్ కల్పించాలి. రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా 4722 మంది గ్రామ సర్వేయర్లను మిగిలిన శాఖలలో విలీనం చేయాలి. రీసర్వే విధుల నిర్వహణకు అవసరమైన లాప్ టాప్ లు మరియు రోవర్లు మరియు స్టేషనరీ ని తగిన మోతాదులో సరఫరా చేయాలి. రీసర్వే విధులకు సంబంధించిన పెండింగ్ టిఏ/డీఏ లు మరియు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలి. ఇతర సచివాలయ ఉద్యోగులకు వర్తింపజేస్తున్న ప్రయోజనాలన్నీ గ్రామ సర్వేయర్లకు కూడా వర్తింపజేయాలన్నారు.

## అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి లభ్యం

### ఆసుపత్రికి తరలించి వైద్యాన్ని అందించిన పోలీసులు



అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం లోని పంపనూరు తాండ కుర్లపల్లి గ్రామాల మధ్యలో ఉన్న అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. అతని శరీరంపై ఎలాంటి దుస్తులు కూడా లేకపోవడంతో తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతనికి దుస్తులు వేసి అనంతరం 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అతనికి వైద్య సేవలను అందించేందుకు చర్యలు చేపట్టాలని వైద్యులకు సూచించారు. ఇతనికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లభించలేదని వారు తెలిపారు. అతను కేవలం బైక్ బైక్ అంటూ నినాదాలు చేస్తున్నాడని వారు తెలిపారు. అతనిని గుర్తిస్తే ఆత్మకూరు పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: చదం గ్రామంలో ఎండిపోయిన నీటితోటె అని శీర్షిక నేటి దినపత్రిక సూర్యలో ఈనెల 16వ తేదీన వెలబడింది ఈ వార్తపై రాయదుర్గం ఎంపిడిఓ స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో నా నీటితోటి నీరందించి పశువులకు మూగ జీవులకు ఎక్కడున్నా గ్రామస్తులకు నీటి కొరత తీర్చడం జరిగింది నేటి సూర్య దినపత్రికలో వార్తకు స్పందించి సమస్య తీర్చినందుకు అక్కడున్న గ్రామస్తులు దినపత్రికకు కృతజ్ఞులు తెలిపారు.

## రీసెర్వేపై అధికారులకు శిక్షణ కార్యక్రమం



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా కలెక్టరు వారి ఆదేశము మేరకు రెవెన్యూ అధికారి, కల్యాణదుర్గం వారి ఆద్వర్యములో రాయదుర్గం పట్టణం నందు డి.డబ్ల్యు.ఎం.ఎ. మీటింగ్ హాల్ నందు రి సర్వే పై వచ్చిన కొత్త సర్కులర్ ల గురించి తెలుపుతూ మంగళవారం సంబంధిత అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ శిక్షణ తరగతులకు నియోజక వర్గములోని అందరు మండల తహశీల్దార్లు, కల్యాణదుర్గం డివిజన్ ఇన్స్ పెక్టర్ సర్వే వారు, మండల రిసర్వే డిప్యూటీ తహశీల్దారు, మండల రెవెన్యు ఇన్స్ పెక్టర్లు , మండల సర్వేయర్లు ,గ్రామ రెవెన్యు అధికారులు మరియు గ్రామ సర్వేయర్లు హాజరైనారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బొమ్మనహాల్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో బొమ్మనహల్ తహసిల్దార్ సి మునివేలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశం ఉద్దేశించి తహసిల్దార్ మునివేలు, ఎస్సై నబి రసూల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు వాహన చోధకులు ఎలిమెంట్ వాడాలన్నారు. కార్లు తదితర వాహనాలు వాడేవారు బెల్ట్ తప్పని సరిగా వాడాలన్నారు. వాహనంలో వెళ్లే సమయంలో ఫోన్లో మాట్లాడకూడదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## వర్క్ షాప్ సమావేశంలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు



బొమ్మనహళ్, మేజర్ న్యూస్ : విజయవాడ మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయం నందు జిల్లా పార్లమెంటరీ కమిటీ వర్క్ షాప్ సమావేశంలో బొమ్మనహల్ మండలం దర్గా హోన్నూర్ గ్రామానికి చెందిన తెలుగు తమ్ముళ్లు హాజరయ్యారు. నూతనంగా ఎంపికైన నియోజకవర్గ ఎస్సీ ఎస్టీ అధికార ప్రతినిధి ఆనంద్ వర్క్ షాప్ సమావేశానికి హాజరయ్యారు.



## విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్‌కు ఘన సన్మానం

### వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో సత్కరించిన కాంట్రాక్టర్ బాబు

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ కు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారుల జాబితాలో ఉత్తమ అధికారిగా అవార్డును నగరంలోని పోలీసు పరేడ్ క్రీడా మైదానంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ విష్ణు చరణ్, జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నేపథ్యంలో ఆయనను మంగళవారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖకు సంబంధించిన కాంట్రాక్టర్ బాబు ఆయనకు ప్రత్యేకంగా వెంకటేశ్వర స్వామి జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ గా ఆయన అందిస్తున్న సేవలు ఎనలేని వని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేఏవో సయ్యద్ బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## గవి మఠం సహాయ కమిషనర్ గా మల్లికార్జున ప్రసాద్

### జిల్లా దేవదాయ శాఖ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం సహాయ కమిషనర్ గా జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ అదనపు బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుత సహాయ కమిషనర్ కె రాణి మంగళవారం జిల్లా కేంద్రంలోని దేవాదాయ శాఖ కార్యాలయానికి వెళ్లి మల్లికార్జున ప్రసాద్ కు బాధ్యతలు అప్పగించారు. త్వరలో జరగనున్న శ్రీశ్రీశ్రీ చంద్రమౌలేశ్వర స్వామి బ్రహ్మ రథోత్సవ వేడుకలను పట్టణంలోని అన్ని వర్గాల ప్రజల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని గవి మఠం సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. గత ఏడాదికి పైగా గవి మఠం మేనేజర్, సహాయ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టినందుకు కె రాణి సంతృప్తి వ్యక్తం చేశారు. గవి మఠం సిబ్బంది గుగ్గిళ్ళ గోపాలకృష్ణ, మధు, రఘు తదితరులు సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ కు శాలువతో పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సింహ వాహనంపై రంగనాథుడు



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తొండపాడు రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రెండవ రోజు రంగనాథుడు సింహ వాహనంపై దర్శనమించారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సహిత రంగనాథుడి ఉత్సవ విగ్రహాలను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి రథంలో సింహ వాహనంపై ఉంచి జమ్మి చెట్టు వరకు ఊరేగింపు చేశారు. అలయ అర్చకులు రవికుమార్, చేతన్ వర్మ, లిఖిల్ వర్మ, ఉదయ్ కుమార్ లు వేకువజామున నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయశాఖ అధికారిని శోభ, అలయ కమిటీ మాజీ చైర్మన్ రంగస్వామి రెడ్డి, యాదవ్, మండలం కన్వీనర్ లక్ష్మీ రంగయ్య, సిబ్బంది రామకృష్ణ, బాలు మేహన్ లు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించారు. సిఐ రామారావు, ఎస్ఐ సురేష్ తిరుపాలు సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు.

## స్రవంతికి ఉత్తమ సర్వేయర్ గా అవార్డు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రానికి చెందిన హురళి విజయనంద పద్మావతి కుమార్తె స్రవంతి ఉత్తమ సర్వేయర్ గా అవార్డు అందుకున్నారు. స్రవంతి కళ్యాణ్ దుర్గం బ్రహ్మసముద్రం మండలంలో సర్వేయర్ గా సచివాలయంలో విధులు నిర్వహిస్తుంది. 26న జరిగిన రిపబ్లిక్ డే సందర్భంగా హుర్లీ స్రవంతికి ఉత్తమ సర్వేయర్ గా అవార్డు అందుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. అవార్డు అందుకున్నందుకు తోటి ఉద్యోగస్తులు బంధువులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు.

# యువత ఓటు విలువ తెలుసుకోవాలి..

### మై భారత్ ఆధ్వర్యంలో మై భారత్ మై ఓటు పాదయాత్ర నిర్వహణ




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్, జేఎన్టియు ఓ.టీ.పీ.ఆర్.ఐ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా, మై భారత్ మై ఓటు పాదయాత్ర ర్యాలీ ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూఏ ఓటిపిఆర్ఐ సంస్థ సంచాలకులు ఆచార్య శ్రీ జీవి సుబ్బారెడ్డి, జేఎన్టీయూఏ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య డాక్టర్ జి మమత, ఐక్యరాజ్య సమితి యూత్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, ప్రిన్సిపాల్ సి. గోపినాథ్, మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జ్ జి. శ్రీనివాసులు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్ కుమార్, కె. జయమారుతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ లహరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఓటు విలువను తెలుసుకోవాలి ప్రపంచం లో అత్యధిక యువత కలిగిన దేశం కాని మన యువత ఓటు హక్కును వినియోగించడం లో మాత్రం చాలా వెనుకబడి ఉంటారు అని పేర్కొన్నారు, అలాగే భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన ఓటు అనే ఆయుధాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని సమర్థవంతమైన నాయకుణ్ణి ఎన్నుకొనేందుకు కృషి చేయాలనీ పేర్కొన్నారు. అలాగే యువత అందరూ జాతీయ ఓటర్ పోర్టల్ లో మీ పేర్లను రిజిస్టర్ చేసుకొని ఓటు హక్కును ఊయోగించుకొని వికసిత భారత్ దేశం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.. అలాగే ఫస్ట్ టైం ఓటర్లను చైతన్య పరచాలానే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం మై భారత్ మై ఓటు అనే నినాదం తో యువత లో చైతన్యం కలిగించాలి అనే ఉదేశ్యం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం లో ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు అంబరీష్, శోభ రాణి, ప్రవీణ్ నాయక్, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, యువతీ యువకులు పాల్గొన్నారు.

### విద్యార్థుల ప్రతిభకు వేదికగా

# గేట్స్ హానర్ అవార్డులు




**గుత్తి, మేజర్ న్యూస్** : గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రతిఏటా నిర్వహించే "గేట్స్ హానర్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం" ఈరోజు అత్యంత ఘనంగా జరిగింది. అకాడమిక్ పరీక్షల్లో 80 శాతం పైగా మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థుల కు, వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రతిభా పురస్కారాలను అందజేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బీటెక్ చదువుతున్న విద్యార్థులకు ఈ అవార్డులను ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఎన్టీయూ యూనివర్సిటీ అనంతపురం డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్ నాగప్రసాద్ నాయుడు తమ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థుల కళ్లలో ఆనందం, ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపించగా, తమ పిల్లల విజయాలను ప్రత్యక్షంగా చూసిన తల్లిదండ్రుల ముఖాల్లో గర్వం, సంతోషం వెల్లివిరిసాయి. అవార్డులు అందుకున్న విద్యార్థులు మాట్లాడుతూ, "మా కృషికి ఈ విధంగా గుర్తింపు లభించడం మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు ప్రోత్సాహంగా ఉంది" అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తమ పిల్లల భవిష్యత్తు గేట్స్‌లో సురక్షితంగా ఉందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఇదే రోజున కళాశాల వ్యవస్థాపకులు దివంగత వి.కే. సుధీర్ రెడ్డి 80వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం మరింత భావోద్వేగంగా మారింది. విద్య, క్రమశిక్షణ, విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించాలన్న సుధీర్ రెడ్డి ఆశయాలకు ఈ కార్యక్రమం సజీవ నిదర్శనంగా నిలిచింది. గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభను గౌరవిస్తూ, తల్లిదండ్రుల గర్వానికి వేదికగా నిలుస్తూ, వ్యవస్థాపకుల ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతోందని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించిందనీ వక్తలు స్పష్టం చేశారు, కార్యక్రమంలో కరస్పాండెంట్ వీ.కే పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీవాణి, ఎండి రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ నమ్రత, ఏఓ ఇంతియాజ్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు..





▸▸ మొదటి పేజీ తరువాయి

పార్టీ బలోపే తానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు జిల్లా అధ్యక్షులు పిలుపునిచ్చారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 2019 నుండి 2024 వరకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరిచి, రాష్ట్ర ప్రజల ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో చేసిన చిన్న పొరపాట్లను పార్టీ దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందన్నారు . వైయస్సార్ కాంగ్రెస్ పార్టీమల్లి అధికారం చేపట్టడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు. అనంతరం మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రైతుకు కూడా ఒక రూపాయి ఇవ్వలేదని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సీఎం చంద్రబాబు తో ఆ పిచ్చామని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సభలో చెప్పారని మాజీ ఎంపీ గుర్తు చేశారు. రైల్వే లైన్ పనులకు 250 కోట్లు నిధులు ఎంపీగా ఉన్నప్పుడు మంజూరు చేయించాను అన్నారు. 250 కోట్లు నిధులు మంజూరు కావడంతో పావగడ రైల్వే పనులు జరుగుతున్నాయన్నారు. వాటిని కూటమి ప్రభుత్వంలో మంజూరు చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి , మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో రైల్వే లైన్లను ప్రారంభించి కళ్యాణ్ దుర్గం పట్టణానికి అభివృద్ధికి కృషి చేశారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి చేయకుండా మాపై తప్పుడు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జీడిపల్లి నుంచి కుప్పం వరకు ఎమ్మెల్యే సురేంద్రబాబు కాల్వ పనులు పూర్తి చేసి కుప్పం ప్రజలకు నీళ్లు అందించారన్నారు. బీటీపీ పనులను పూర్తి చేసి నియోజకవర్గ రైతులకు నీళ్లు ఇవ్వాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ఆధారపడే నియోజకవర్గ ప్రజలకు బీటీపీ పనులను పూర్తి చేసి రైతులకు ఆదుకోవాలని అన్నారు. శెట్టూరు తాసిల్దార్ దేవరకొండ బ్లాస్టింగ్ పర్మినెంట్ లో ఉన్నాయని పత్రిక ప్రకటన చేసిందన్నారు. అదే విషయం సమాచార హక్కు చట్టం కింద తాసిల్దార్ ను సమాచారం అడిగితే పర్మిషన్లు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు వైసీపీ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతా మాసోత్సవాలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి సమీపంలో గల మోడల్ స్కూల్ యందు విద్యార్థినీ, విద్యార్థులకు వాహనాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కదిరి ఆర్టీవో శ్రీనివాసులు విచ్చేసి విద్యార్థి నీయులకు రోడ్డు ప్రమాదాలు, వాహనం నడిపేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు.. ప్రతి ఒక్క రూ నిత్య అలవాటుగా హెల్మెట్ వాడటం అలవరించుకోవాలని, వాహనాన్ని వేగంగా నడపడం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలంటే వ్యక్తిగత అవగాహనతో పాటు రోడ్డు నియమాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బావాఖ్రుద్దీన్ , మోటార్ వాహన తనిఖీ అధికారి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రటరీకి సమ్మె నోటీస్



**ముదిగుబ్బ మేజర్ న్యూస్:** కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో 12వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టనున్న కార్మికుల సమ్మెపై మంగళవారం స్థానిక పంచాయతీ సెక్రటరీ నారాయణస్వామికి సిఐటియు, సిపిఎం, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు సమ్మెనోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల పాటు పోరాడి సాధించిన కార్మికుల హక్కులు కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, హెయిర్, పెయిర్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత, ఎనిమిది గంటల పనివేళలు, ప్రభుత్వ రంగ పరిశ్రమలకు రక్షణ, పారిశుద్ధ్య కార్మికులు కనీస వేతనాలు, కార్పొరేట్ విధానాలకు వ్యతిరే కంగా, 12వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సిఐటియు మండల కార్యదర్శి బాబ్జాన్, సిపిఎం రైతుసంఘం మండల కార్యదర్శి వెంకటేష్, పకీరప్ప, ముస్తఫా, పారిశుద్ధ్య కార్మికులు ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా తహాశీల్దార్ షాబుద్దీన్



**తనకల్లు, మేజర్ న్యూస్:** తనకల్లు మండల తహాశీల్దార్ షాబుద్దీన్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాస్థా యి ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. సోమవారంనిర్వహించిన అధికారిక వేడుకల్లో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, స్మారక చిహ్నాన్ని స్వీకరిం చారు.ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం, రైతుల సమస్యల పరిష్కారంలో చూపిన చొరవ, పారదర్శక పరిపాలనకు కట్టుబాటు ఈ పురస్కారానికి కారణమయ్యాయి. భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ సేవలు, సంక్షేమ పథకాల అమలులో వేగవంతమైన చర్యలు తీసుకుంటూ ప్రజల విశ్వాసాన్ని పొందిన అధికారి గా ఆయన గుర్తింపు పొందారు.మండల పరిధిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభతరం చేయడంలో షాబుద్దీన్ చేసిన కృషి ప్రత్యేకంగా ప్రశంసనీయం. కార్యాలయానికి వచ్చే ప్రతి పౌరుడిని సానుభూతి తో, సమయపాలనతో పలకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా సహచర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో సేవలు కొనసాగిం చాలనిఆకాంక్షించారు. మండలానికి ఈ గౌరవం దక్కడం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

## 29న మండల సర్వసభ్య సమావేశం

**ఓడి చెరువు, మేజర్ న్యూస్ :** ఈనెల 29న స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివరాం ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు. ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను అధ్య క్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తప్పనిసరిగా అన్నిశాఖల అధికారులు హాజరు కావాలన్నారు.

### పశుపతినాథస్వామి ఆలయ అభివృద్ధికి

# ఎమ్మెల్యే కాలవ విన్నపం

### సానుకూలంగా స్పందించిన స్పెషల్ సిఎస్ అజయ్ జైన్.



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** చారిత్రాత్మకంగా ప్రసిద్ధిగాంచిన లింగాలబండ పశుపతినాథస్వామి ఆలయ అభివృద్ధి, పునరుద్ధరణ పనులను స్థానిక భక్తుల సహకారంతో చేపట్టేందుకు వీలుగా అనుమతులు ఇవ్వాలని రాష్ట్ర టూరిజం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ కు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విన్నవించారు. విజయవాడలోని ఆయన కార్యాలయంలో మంగళవారం సాయంత్రం కలుసుకొని ఆలయ అభివృద్ధిపై వినతిపత్రం అందజేశారు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న రాయదుర్గం నియోజకవర్గంలో శైవ భక్తులు అధిక సంఖ్యలో నివసిస్తున్నారని పేర్కొన్నారు. శైవ ఆగమ శాస్త్రానుసారం ఈ ఆలయాన్ని పునరుద్ధరించి, దాని పవిత్రతను పునరుజ్జీవింప జేయాలని, సక్రమ ఆరాధనకు అనువుగా మార్చాలని భక్తులు కోరుతున్నారని తెలియజేశారు. ఈ ఆలయం అపారమైన చారిత్రక మరియు ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉందని వివరించారు. భారతదేశంలో ఇలాంటి ఆలయాలు చాలా అరుదుగా ఉండగా, ఈ ఆలయాన్ని నేపాల్?లోని ప్రపంచ ప్రసిద్ధి చెందిన పశుపతినాథ ఆలయంతో పోలుస్తారని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఒక సందర్భంలో రాయదుర్గం మరియు ఈ ఆలయాన్ని ప్రస్తావించడంతో, ఈ దేవాలయానికి జాతీయ స్థాయిలో ప్రాధాన్యం మరియు గుర్తింపు లభించిందన్నారు. ఈ ఆలయాన్ని మొదట చాళుక్య వంశానికి చెందిన పాలకులు నిర్మించగా, అనంతరం విజయనగర సామ్రాజ్య పాలకులు దీనిని పునరుద్ధరించారని గుర్తుచేశారు. దురదృష్టవశాత్తు, కాలక్రమేణా పవిత్ర శివలింగం, నందులు దెబ్బతిని, నిత్య పూజలు మరియు అభిషేకాలు సక్రమంగా నిర్వహించడం కష్టంగా మారిందని విన్నవించారు. అమూల్యమైన సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రోత్సహించి, స్థానిక ప్రజలకు మేలు చేకూరుతుందని ఇదివరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు విన్నవించానని తెలియజేశారు. తన విజ్ఞప్తి మేరకు సదరు లేఖపై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి పంపిన ఉత్తర్వును కూడా ఇందువెంట జతపరచడం జరిగిందన్నారు. ఈ ఆలయాన్ని రాష్ట్ర పురావస్తు శాఖ పరిధి నుండి డీ-నోటిఫైచేసి స్థానిక భక్తుల సహకారంతో అభివృద్ధి చేసుకునేలా అనుమతులు ఇప్పించాలని కోరారు. ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తిపై అజయ్ జైన్ సానుకూలంగా స్పందించారు. తప్పకుండా త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని గొడ్డువెలగల, కటారుపల్లి గ్రామ సచివాలయాలను మంగళవారం ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ పద్మనాభరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గొడ్డువెలగల, తుమ్మలబైలు చెక్పోస్ట్ కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు గ్రామ పంచాయితీ ఆస్తుల పరిరక్షణ కొరకు ఎఫ్ఈఎస్ సంస్థ ప్రతినిధుల ద్వారా పంచాయితీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై పంచాయితీ కార్యదర్శులకు అవ గాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఈఎస్ ప్రతినిధులు,డిప్యూటీ ఎంపీడీఓ సునీతమ్మ, పంచాయితీ కార్యద ర్శులు భాష, వసుం ధర శివమూర్తి, లోహిత, సాధిక్ భాష,సిబ్బంది పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన వీఆర్వో



**హిందూపురం మేజర్ న్యూస్:-** రూరల్ మండల పరిధిలోని కిరికేర గ్రామపంచాయతీ సచివాలయం 3 లో విఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న హరిత ఓ వ్యక్తి తో ఇంటి పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు కొరకు రూ.5,000 లంచం అడగగా బాధితుడు లంచం ఇవ్వడానికి ఇష్టం లేక ఏసీబీని ఆశ్రయించడం జరిగింది. అయితే పంచాయతీ కార్యాలయంలో లంచం తీసుకోకుండా ఇతర ప్రాంతంలో వీఆర్ఏ రామాంజినప్ప ను పంపి డబ్బులు తీసుకుంటూ ఇద్దరు ఏసీబీ కి దొరకడం జరిగింది.



### పారిశుద్ధ్యకార్మికుని కుటుంబానికి

# రూ.52 వేలు ఆర్థిక సాయం

### - మానవత్వం చాటిన పంచాయతీ అభివృద్ధి అధికారులు

**తనకల్లు, మేజర్ న్యూస్:** మండలంలోని చిన్నరామన్నగారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్న రాజప్ప ఈ నెల 21వ తేదీన గోరంట్లకు వెళ్తుండగా మార్గ మధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారులు మానవత్వంతో స్పందించి, బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.52,700 నగదు సహాయాన్ని మంగళవారం వారి గ్రామానికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి అధికారులు మాట్లాడుతూ తక్కువ వేతనాలతో గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం ప్రమాద బీమా కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలా చేయడం వల్ల ఇలాంటి అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు రామ్మోహన్, విశ్వనాథ్ రెడ్డి, విజయ్, మస్తాన్, షబ్బీర్ నాగేశ్వర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, నరసింహులు, అంజి,, చంద్ర నాయక్, జమీర్, ఉదయ్, హనుమంతరాయప్ప,జైపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రావణ్, ఈశ్వర్, గోపి , ధనుంజయ్, అలీ, విజయ్ నాయక్, భాస్కర్, శంకర్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక కుటుంబ సభ్యులకు

# ఉద్యోగ అవకాశం కల్పించాలి

### - జిల్లా ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు ఆధ్వర్యంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామికి మంగళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ విధులు నిర్వహించలేని కార్మికుల కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అలాంటి కుటుంబాలలోని అర్హులైన పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రస్తుతం ఉన్న రిటైర్మెంట్ వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని కమిషనర్ ను కోరారు. 2010 నుంచి 2021 సంవత్సరాలకు సంబంధించిన పీఎఫ్ నిధులు ఇప్పటివరకు మున్సిపల్ కార్మికులకు అందలేదని, ఈపీఎఫ్ అధికారులు సూచించిన విధంగా పెండింగ్ పీఎఫ్ మొత్తాలు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు ఐడీ కార్డులు, సర్వీస్ సర్టిఫికెట్లు లేకపోవడం వల్ల రిటైర్మెంట్ సమయంలో గ్రాట్యుటీ, పెన్షన్ లాంటి లాభాలు కోల్పోతున్నారని పేర్కొని, అవసరమైన అన్ని డాక్యుమెంట్లు వెంటనే జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న అదనపు వర్కర్స్ అందరికీ ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపాల్, కే.ఆర్. సురేష్, ఎం. ఓబులేసు, ఎస్. వెంకట నరసయ్య, రాఘవ, శశి, దేవా, లక్ష్మణ్, నరసింహులు, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**11 మంది లబ్ధిదారులకు రూ.14.81 లక్షల విలువైన చెక్కులు అందజేత**
**- పాల్గొన్న హరీష్ బాబు**



**శ్రీ సత్యసాయిజిల్లాప్రతినిధి మేనేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఉ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు సుమారు రూ.14 లక్షల 81 వేల 470 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గానికి చెందిన పేదలు, మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సమయంలో వారికి ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మానవీయ దృక్పథంతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో రూ.7.68 కోట్ల ఆర్థిక సహాయం లబ్ధిదారులకు అందించామని, మంగళవారం పంపిణీ చేసిన రూ.14.81 లక్షలతో కలిపి మొత్తం రూ.7.83 కోట్ల నిధులను ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఖర్చు చేసినట్లు హరీష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు పోతుకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిని దోచుకొన్న ఘనత గత ప్రభుత్వానిదే!!

**అనుమతి లేకున్న మట్టిని తరలిస్తే... చర్యలకు అధికారులకు ఆదేశం**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మట్టిని దోచుకొన్న ఘనత గత ప్రభుత్వనిదే అని కూటమి నాయకులు అన్నారు. గత రెండు రోజులుగా సోషియల్ మీడియాలో సాగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మాట్లాడుతు గత రెండు రోజులుగా కొందరు అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారని దానిని అధికార పార్టీ నాయకులకు అంటకట్టడం సారి కాదని వాస్తవాలు తెలుసుకొని ప్రచారం చేయాలని అయన అన్నారు. మట్టి దోపిడీ భూ కబ్జాలు ఇసుక దోపిడీ దౌర్జన్యాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిందని దోచుకోవడమే ధ్యేయంగా పాలన సాగించినందుకు ప్రజలు వారికీ తగిన గుణపాఠం చెప్పి ప్రతిపక్షం హోదాను కూడా ఇవ్వలేదని అయన విమర్శించారు. ఎంతటి వారైనా మట్టిని అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులను కోరడమైనదని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం అవసరాలకు అవసరం ఇయినా మట్టిని అధికారుల నుండి ఉచితగా తరలించుకొనే వెసలు బాటును కూటమి ప్రభుత్వం ప్రజలకు కల్పించిందని రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్ తెలిపారు. అక్రమంగా మట్టిని రవాణా చేయడాన్ని మా ప్రభుత్వం ప్రోత్సాహం చేయదని అసత్య ప్రచారం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగే నాయక్, యువ నాయకుడు నిమ్మల శ్రీధర్మాజీ, కార్యదర్శి వేణుగోపాల్, గిరి, జయరాం, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు, రహదారుల భద్రత పై డ్రైవర్లకు అవగాహన



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలో మంగళవారం సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాహన డ్రైవర్లకు రహదారి భద్రత, రోడ్డు నియమాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్రైవర్లను ఉద్దేశించి సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రైవర్లు తప్పకుండా రోడ్డు నియమాలను పాటించాలని, రహదారికి ఇరువైపులా ఉన్న రోడ్డు సూచికలను గమనిస్తూ వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడప రాదని, ద్విచక్ర వాహనాలలో ట్రిపుల్ రైడింగ్ నేరమని, రోడ్డు నియమాలను పాటిస్తూ వాహనాలను ఎడమవైపునే నడపాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని తదితర సూచనలు సలహాలు అందించారు. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్కరూ ప్రమాదాల నివారణకు పాటుపడాలని, అది మనందరి కర్తవ్యంతోపాటు బాధ్యతగా గుర్తించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ పనులను పూర్తి చేయాలి

**- కొత్త పనులు త్వరగా ప్రారంభం కావాలి.. ఎమ్మెల్యే**
**- మూడు మండలాల అధికారులతో ఎమ్మెల్యే సునీత సమావేశం**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కింద చేపట్టిన పనులు ఎక్కడా పెండింగ్ లో ఉండకూడదని వాటిని వెంటనే పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ఆమె అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ డిఈ, ఏఈలు ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు. అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లో ఇప్పటివరకు ఎన్ని పనులు జరుగుతున్నాయి. అవి ఎంతవరకు వచ్చాయన్న విషయాల గురించి ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేసి మస్టర్లు క్లోజ్ చేయాలన్నారు. అలాగే కొత్త పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న పరిస్థితుల గురించి కూడా ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సునీత**

రాప్తాడు నియోజకవర్గంలో పలువురికి ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. మొత్తం ఆరు మండలాలకు సంబంధించి 55 మందికి గాను 23 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు గతంలో ఎప్పుడూ లేనివిధంగా సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీ కింద మొత్తం 7 కోట్ల 75 లక్షల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ ఇంత పెద్ద సాయం అందలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ఎలాంటి సాయం అడిగినా చేస్తున్నారన్నారు. ప్రజలు ఆరోగ్య విషయంలో ఎక్కడా ఇబ్బంది పడకూడదన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశం అని.. ఆయనకు రాప్తాడు నియోజకవర్గ ప్రజలు తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

**బాధితులకు ఆర్థిక సహాయం...**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మంగళవారం మండలంలోని బాధిత కుటుంబాలను పరామర్శించారు. రామగిరి మండలం, నసనకోట గ్రామానికి చెందిన జయం సురేంద్ర అనారోగ్యంతో గత ఆదివారం మరణించగా మంగళవారం వారి నివాసానికి వెళ్లి అయన కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసాను కల్పించారు. అలాగే వారికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కూడా పరిహారం వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## లా విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**- రూ.20,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత**



**రాప్తాడు మేజర్ న్యూస్** :మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన లా విద్యార్థిని బాలకొండ భవాని గత వారంలో మర ణించగా సోమవారం ఎమ్మెల్యే పరిటాల సునీత వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 20 వేలను ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపుకొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సర్వేయర్ల సమస్యలను పరిష్కరించండి



**నార్పల మేజర్ న్యూస్** మండలంలోని గ్రామలలో విలేజ్ సర్వేయర్లుగా విధులు నిర్వహిస్తున్నాము. సర్వేర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల డిప్యూటీ తహసిల్దార్ ప్రకాష్ రావుకు మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. సర్వేర్లుగా మేము 5 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన సచివాలయ ఉద్యోగుల మాదిరిగా తమకు కూడా బేసిక్ 34 వేల వేతనం మంజూరు చేయాలని, పదోన్నతుల్లో ప్రాధాన్యం, సాంకేతిక అలవెన్స్ మంజూరు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం వినతి పత్రాన్ని అందించారు. తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు సర్వే పనులు చేయబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, జగన్, సురేష్, రాజేష్, విజయ్, ఎర్రి స్వామి, రంగస్వామి, మనోజ్, మైనుద్దీన్, లలిత, సాజియా, కవిత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారించడమే లక్ష్యం

**సీఐ కౌలుట్లయ్య**



**నార్పల మేజర్ న్యూస్** మండల పరిధిలోని నాలుగు రోడ్ల కూడలిలో శింగనమల సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో వాహనాలపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో వాహనాలను ఆపి డ్రైవర్ లైసెన్స్‌లు, వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తదితర డాక్యు మెంట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వారిని హెచ్చరిస్తూ, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా భద్రతా నియమాలు అనుసరించాలని డ్రైవర్లకు స్పష్టమైన సూచనలు చేశారు. ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టామని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది చలపతి, భార్గవ రాముడు, అమర్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో బేల్దారి కప్పల మల్లికార్జున మృతి

**- ఆర్థిక సహాయం చేసిన టిడిపి నాయకుడు సందా రాఘవ**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** ధర్మవరంలో నీ యాదవ వీధి కి చెందిన బేల్దరి కప్పల మల్లికార్జున గుండె పోటుతో మంగళవారం మృతి చెందారు. మృతి చెందిన కప్పల మల్లికార్జున కుటుంబం ఆర్థిక పరిస్థితుల దృష్టిలో ఉంచుకొని చేనేత ప్రముఖులు, టిడిపి నాయకులు సందా రాఘవ తమ వంతు సహాయం అందజేశారు . సందా రాఘవ విషయం తెలుసుకుని తమ సన్నిహితుల చేత రూ. 10,000 మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## రామాలయ పునరుద్ధరణకు సహకరించండి





పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని నిడి మామిడి గ్రామంలో రామా లయ పునరుద్ధరణ కోసం సహకరించాలని పుట్టపర్తి తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తిని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు గ్రామస్తులు మంగళవారం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.గ్రామంలో ఉన్న పురాతన రామాలయం శిథిలావస్థకు చేరుకుందని దానిని తొలగించి అదే స్థానములో రామాలయ పునర్నిర్మాణం చేపట్టడానికి గ్రామస్తులు, టీటీడీ సహాయ సహకారాలు అందిస్తున్నారని అందుకోసం ఆ స్థలానికి పట్టాను మంజూరు చేయాలని వారు తాసిల్దార్ని కోరారు. అంతేకాక అందుకు సంబంధించిన కార్యక్రమాలను చూడాలని వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చంద్రశేఖర్, రామప్ప, ఏ వెంకటప్ప ,ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

## కె.వి మహిధర్ కు ఉత్తమ ప్రతిభ అవార్డు..



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: రిపబ్లిక్ డే సందర్భంగా కళారంగం లో చేసిన సేవలకు గాను అనంతపురానికి చెందిన కె. వి. మహీధర్ ఇన్చార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ నుండి ఉత్తమ ప్రతిభా అవార్డు అందుకున్నారు. విశ్రాంత బ్యాంకు ఉద్యోగి అయిన మహీధర్ జిల్లాలో ప్రముఖ గాయకులు. మహతి లలిత సంగీత పాఠశాల నిర్వహిస్తూ ఎంతో మంది ఔత్సాహిక గాయనీ, గాయకులకు తర్ఫీదు ఇస్తున్నారు. భువన విజయం లో పింగళి సూరన గా దాదాపు వంద ప్రదర్శనల లో నటించారు. తెలుగు భాషా వికాస ఉద్యమ గాయకుడుగా భాషాభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఎన్నో భక్తి ఆల్బమ్స్ రూపొందించి ప్రముఖులచే మన్ననలందుకున్నారు. ఈ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## మీ కోసం ... మీ భద్రత

### – రోడ్డు సేఫ్టీ మిషన్ లో అర్బన్ సీఐ జయనాయక్

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించి, క్షేమంగా గమ్యస్థానం చేరితే మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబసభ్యులతో సంతోషంగా ఉండగలుగుతారని అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. పాతబస్టాండ్ లోని బస్ షెల్టర్ లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డితో కలిసి జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆయన రోడ్డు సేఫ్టీ మిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవ్ చేసే వాళ్లు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటిస్తే, ప్రమాదాలు నివారించవచ్చన్నారు. అలా కాకుండా అతి వేగం, ట్రిపుల్ రైడింగ్, జిగ్ జాగ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్లే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలాగే ప్రతి వాహనచాలకులు డ్రైవింగ్ లైసెన్స్, వాహనం ఆర్సీ, పొల్యూషన్ సర్టిఫికెట్, ఫిట్నెస్ సర్టిఫికెట్లు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ కార్యాలయ సిబ్బంది. అర్బన్ స్టేషన్ ఎస్ఐ ప్రసాద్, పోలీసులతో పాటు ఆటో డ్రైవర్లు, ఇతర వాహనదారులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ అప్పగించిన కంట్రోలర్ ఈశ్వరయ్య



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు నందు సైదాపురంనకు చెందిన నాగేంద్ర అనే ప్రయాణికుడి వేచి వుండే టేబుల్స్ పైన తన సెల్ ఫోన్ మంగళవారం మధ్యాహ్నం మరచిపోయి బస్సు ఎక్కాడు. ఈ విషయాన్ని గమనించిన ఆన్ డ్యూటీ కంట్రోలర్ ఈశ్వరయ్య, ఆ సెల్ ఫోన్ ను భద్రము చేసుకుని, తదుపరి నాగేంద్ర తో వివరాలు కనుక్కుని, సెల్ ఫోన్ ను పోగొట్టుకున్న నాగేంద్ర అప్పగిం చారు. కంట్రోలర్ ఈశ్వరయ్య నిజాయితి కదిరి డిపో మేనేజరు రామకృష్ణ, సిబ్బంది బైరిశెట్టి, రమణ, రవీంద్ర తదితరులు కొనియాడారు.

## ఆకస్మిక భద్రతా

# తనిఖీలు చేపట్టాలి..

### –దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ...




గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: భద్రతా చర్యలలో భాగంగా రైల్వే అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలను చేపట్టి సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ అన్నారు. రైల్వే జోనల్ కార్యాలయం నుండి ఆయన మంగళవారం భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సకాలంలో స్పందించి ప్రమాదాల నివారణను దోహద పడిన పన్నెండు మంది రైల్వే సిబ్బందికి 'ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్' అవార్డులను ఆయన ప్రధానం చేశారు. రైలు నిర్వహణలో భద్రతపై కట్టుబాట్లను మరింత బలపరుస్తూ, రైల్ నిలయంలో నిర్వహించిన విస్తృత సమీక్ష సమావేశంలో శ్రీవాస్తవ అసురక్షిత పరిస్థితులను ముందుగా గుర్తించి ప్రమాదాలను నివారించడంలో కారకులైన పన్నెండు మంది ఉద్యోగులకు 'ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్' అవార్డులు ప్రధానం చేశారు. సమావేశంలో ఏజీఎం సత్య ప్రకాశ్, ప్రిన్సిపల్ సి ఎస్ ఓ కె.వెంకట రమణారెడ్డి, వివిధ విభాగాల ప్రధానాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో గుంతకల్లు డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా తోపాటు సికింద్రాబాద్,హైదరాబాద్, విజయవాడ,గుంటూరు,నాందేడ్ డివిజన్ డి?ఆర్ ఎమ్ లు డివిజన్ లకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు వర్చువల్ గా నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా స్టేషన్ మాస్టర్లు,లోకో పైలట్లు, పాయింట్స్?మన్,కీ-మ్యాన్ వంటి అత్యంత కీలకమైన విధులు నిర్వహించే సిబ్బందికి ఈ భద్రతా అవార్డులు అందజేశారు. సికింద్రాబాద్ డివిజన్ చెందిన ముగ్గురు, గుంటూరు-ఇద్దరు, విజయవాడ-ఇద్దరు, గుంతకల్లు డివిజన్ నుండి అత్యధికంగా ఐదుగురు ఉద్యోగులకు ప్రధానం చేశారు. అవార్డు గ్రహీతలను అంకితభావంతో విధులు నిర్వహించినందుకు ప్రశంసించారు. ఈ తరహా అవార్డులు సహచర రైల్వే ఉద్యోగుల్లో మరింత అప్రమత్తతను పెంచి, విధుల నిర్వహణ లో భద్రతను ఖచ్చితంగా పాటించేలా ప్రోత్సహిస్తాయని ఆయన తెలిపారు. అనవసరమైన అంచనాలు, నిర్లక్ష్యం అనుకోని ప్రమాదాలకు ప్రధాన కారణాలని ఆయన పేర్కొన్నారు. సులభ మార్గాలు లేదా సులభ విధానాలను అనుసరించకుండా ఉండాలని సిబ్బందిని దిశానిర్దేశం చేశారు.అన్ని విభాగాల అధికారులు, పర్యవేక్షకులు సిబ్బంది అప్రమత్తత, విధినిర్వహణ నియమాల పాటింపుపై దృష్టి సారిస్తూ క్రమంతప్పకుండా భద్రతాతనిఖీలు నిర్వహించాలని ఆయన ఈసందర్భంగా ఆదేశించారు. భద్రతా తనిఖీల సమయంలో పనిస్థలాలు,నిర్మాణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, భద్రతా నిబంధనలు ఖచ్చితంగా అమలవుతున్నాయా లేదో గుర్తించాలని సూచించారు. పని స్థలాల్లో పాటించే భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా అక్కడ పనిచేసే సిబ్బందిని అన్ని భద్రతా అంశాలపై పూర్తి అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు.

## లేపాక్షి బ్రహ్మోత్సవాలపై తాత్కాలిక సమావేశం



లేపాక్షి మేజర్ న్యూస్ :- ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పై ఈవో నరసింహమూర్తి అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సమావేశం వాయిదా వేస్తున్నామని తెలిపారు, ఇలా వాయిదా వేయాల్సి వచ్చినప్పుడు మాతో ఎందుకు పిలిచారని అందరూ వెనుతిరిగారు, ఆ తర్వాత ఈవో మాట్లాడుతూ ప్రస్తుత కమిటీతోపాటు తాత్కాలిక కమిటీ ఏర్పాటు చేద్దామని తెలిపి అందరికీ సర్ది చెప్పి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశం నందు అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఉత్సవాల సమయంలో అన్నదానం, పూల పల్లకి సేవ కొరకు చర్చించి తీర్మానం తీసుకున్నారు, వీఐపీల ప్రోటోకాల్ విషయంలో అందరికీ ఆలయ స్వాగతం ఉంటుందని చర్చించడం జరిగింది. ఈ సమావేశం తో పాటు మరికొన్ని కార్యక్రమాల పై సమావేశం త్వరలో నిర్వహిస్తామని ఈవో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదినారాయణ, అన్నదాన కమిటీ సభ్యులు రాంప్రసాద్, వేచం రవీంద్ర టిడిపి నాయకులు కన్వీనర్ అభిలాష్, గోవిందు, ప్రభాకర్ రెడ్డి, మూర్తి, అనిల్, అంగడి అంజి, మూర్తి, గంగిరెడ్డి, శ్రీనివాసులు, డిష్ మంజు, ఆర్కలాజికల్ అధికారి రాము, అర్చకులు శ్రీనివాసులు, లక్ష్మీ నరసింహ శర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సిడిపిఓకు అంగన్వాడి సమ్మె నోటీస్ అందజేత

కదిరి, మేజర్ న్యూస్: నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలని అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26,000ఇవ్వాలని, రిటైర్డ్ అయిన అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పుప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయాలని, అంగన్వాడీలకు పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీలు పాల్గొంటున్నారని తెలుపుతూ మంగళవారం కదిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి రాధికకి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటి యు నాయకులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయ కులు ప్రమీల, సుజా త, లక్ష్మి విజయ భారతి, మాత, చంద్రకళ, తేజస్విని, రామలక్ష్మి, లక్ష్మీ నరసమ్మ,సిఐటియు పట్టణ కార్యదర్శి బాబ్ జాన్, నాయకులు ముస్తాక్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై

# విద్యార్థులకు అవగాహన

### ఓల్డ్ టౌన్ ఉన్నత పాఠశాలలో పోలీసుల ప్రత్యేక కార్యక్రమం




అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలో విద్యార్థులను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడాలనే లక్ష్యంతో పోలీసు శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు అనంతపురం ఓల్డ్ టౌన్ పరిధిలోని నంబర్ వన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, గంజాయి, పొగాకు ఉత్పత్తుల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ విభాగానికి చెందిన సబ్ ఇన్?స్పెక్టర్ హనుమంతు పాల్గొని, గంజాయి, కృత్రిమ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాల బానిసత్వం వల్ల చదువుపై దుష్ప్రభావం పడటమే కాకుండా భవిష్యత్తు పూర్తిగా నాశనం అవుతుందని హెచ్చరించారు. అలాగే పొగాకు ఉత్పత్తులు, కూల్ లిప్ వంటి వాటి వినియోగం వల్ల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, మానసిక సమస్యలు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని తెలిపారు. చిన్న వయసులోనే ఈ అలవాట్లకు బానిసలైతే జీవితాంతం తీవ్రమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు.మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన చట్టాలు, వాటిని ఉల్లంఘిస్తే ఎదురయ్యే కఠిన శిక్షలపై కూడా విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా దేశ భద్రతకే ప్రమాదంగా మారుతుందని, దీనిని పూర్తిగా అరికట్టేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని తెలిపారు.డ్రగ్స్ లేదా పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం లేదా అనుమానాలు తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల పట్ల నిరాకరణ భావన పెంపొందించి, ఆరోగ్యకరమైన భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా పోలీసులు తెలిపారు.

# ఆసుపత్రిలో తప్పిన పెను ప్రమాదం



**చెడిపోయిన నేబలైజర్ పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం**
**ఒక్కసారిగా వ్యాపించిన పొగలు**
**భయబ్రాంతులకు గురైన రోగులు.**
**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దౌర్భాగ్యం..**




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా పెను ప్రమాదం తప్పింది. అత్యవసర వైద్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా పనిచేయని నేబలైజర్ ను రోగికి అమర్చడంతో ఒక్కసారిగా అందులో నుంచి భారీ ఎత్తున పేలుడుతో కూడిన పొగ చుట్టుకుంది. దీంతో చుట్టుపక్కల ఉన్నవారు భయభ్రాంతులకు గురై అక్కడి నుంచి తప్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీస బాధ్యతను పూర్తిగా మరిచిపోయిన సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ వ్యవహారం చోటుచేసుకుందని తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వరుస ఘటనలు చోటుచేసుకుంటున్న ఇక్కడి అధికారులలో మాత్రం బాధ్యత కనిపించడం లేదు. సోమవారం ఇదే ఘటన చోటు చేసుకుంటున్న తమ తీరులో ఎలాంటి మార్పు చూపించని అధికారులు మంగళవారం కూడా ఒక్కసారిగా పేలుడుతో కూడిన దుర్వాసన వెదజల్లుతూ పొగ కమ్ముకుంది. చెడిపోయిన నేబలైజర్ ను రోగులకు వాడకుండా చర్యలు చేపట్టాల్సిన సంబంధిత సిబ్బంది తమ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడంతో ఈ వ్యవహారం రోజురోజు కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. సోమవారం జరిగిన విధంగానే మంగళవారం కూడా జరగడంతో అక్కడ ఉన్నవారు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

**పర్యవేక్షించని అధికార యంత్రాంగం**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వరుస ఘటనలు చోటుచేసుకుంటున్న దొంగతనాలు జరిగిన కనీసం పట్టించుకోవాల్సిన అధికార యంత్రాంగం వాటి గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. తమ బాధ్యతలను పూర్తిగా విస్మరించి ఆసుపత్రి ప్రాంగణంలో ఉంటూ విధులు నిర్వహించాల్సిన సబిదారు అధికారులు చుట్టపు చూపు వ్యవహారంతో ఆసుపత్రిని పూర్తిగా గాలికి వదిలేసారని విమర్శిస్తున్నారు. కేవలం నామమాత్రపు విధులతో ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజనం ఆసుపత్రి పరిధిలో దౌర్భాగ్యమైన వ్యవహారంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# కందుల కొనుగోలు కేంద్రాలలో సంచుల కొరత



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** ఇప్పటికే రైతు పండించిన కంది పంటను ప్రభుత్వం కొనుగోలు చేసే లోపే కొంతమేర గిట్టుబాటు ధర లేకపోయినప్పటికీ ప్రైవేటు మార్కెట్ కు తరలించారు. అయితే ప్రభుత్వం కంది సాగుచేసిన కంది పంట రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు క్వింటానికి ఎనిమిది వేల రూపాయలు ధర నిర్ణయించింది. అయితే పంట పండించినప్పటికీ కొనుగోలు కేంద్రాల ద్వారా కంది పంటను సేకరిస్తామని ప్రకటన చేసిన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న తీరుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే అక్కడక్కడ కంది కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రారంభించినప్పటికీ, పూర్తిస్థాయిలో సంచులు ట్యాగులు రాకపోవడం వల్ల కందులు కొనుగోలు చేయలేకపోతున్నారు. శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా 25 వేల సంచులు పైచిలుకు అవసరం ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఆ కార్యాచరణకు సంబంధించిన పరిస్థితులు కనిపించడం లేదు. వరుస సెలవుల కారణంగా ఈ సంచల ట్యాగ్ ల సరఫరా మరింత ఆలస్యం అయిందని కొందరు అధికారులు చెబుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ గిట్టుబాటు ధర కల్పించిన ప్రభుత్వం సంచులు సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల పనితీరును మెరుగు పరచవలసిన అవస రం ఎంతైనా ఉంది. ఇలా ఈ విధంగా చూసు కున్నట్లయితే జిల్లా వ్యాప్తంగా దాదాపు రెండు లక్ష ల సంచులు, ట్యాగ్ లు అవసరమని , ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి సరఫరాని వేగవంతం చేయాలని కందిసాగు చేసిన రైతులు కోరుకుంటున్నారు.

# యువగళం పాదయాత్ర చేపట్టి నేటికీ 3 సంవత్సరాలు పూర్తి

**- కేక్ ను కట్ చేసిసంబరాలు చేసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా నాయకులు.**



**మడకశిర, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రస్తుత ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టి నేటికీ మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు యువగళం ప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం యువగళం ప్రతినిధులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెస్ రాజుతో పాటు ఆలపాటి రాజా,ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం చౌదరి, కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ , సగర, ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట..

**- ఆదరణ 3 పథకం తో బీసీల అభివృద్ధి.**
**- అధికారులు, కార్పొరేషన్ల చైర్మన్ ల సమావేశంలో మంత్రి సవితమ్మ.**
**- హాజరైన రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ.**



మడకశిర, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో విజయవాడ పట్టణంలోని గొల్లపూడి బీసీ వెల్ఫేర్ భవనం వద్ద మంగళవారం అధికారులు, బీసీ కార్పొరేషన్ అధికారులు, చైర్మన్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ కార్యక్రమానికి రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, రాష్ట్రంలోని బీసీలకు రాబోయే కాలంలో ఆదరణ3 పథకం ద్వారా చేతివృత్తుల వారికి అవసరమైన పనిముట్లు అందచేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు34% రిజర్వేషన్ లను కల్పించేందుకు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బీసీలకు రక్షణ చట్టం కల్పిస్తామన్నారు. బీసీలను సామాజికంగా కులదూషణ చేయడం, విమర్శించడం లేదా కించపరిచే విధంగా మాట్లాడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.రాష్ట్రం లో బీసీల యొక్క గౌరవం మర్యాదలను కాపాడేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీల రక్షణ చట్టాన్ని త్వరలో అమల్లోకి తీసుకుని వస్తారన్నారు. ప్రత్యేకంగా బీసీల అభివృద్ధికై ఆదరణ 3 పథకం తీసుకొచ్చామన్నారు. అనంతరం ఆదరణ 3 పథకంపై అధికారులు, చైర్మన్ లు సలహాలు సూచనలను సమావేశం లో అందచేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లిఖార్జున,ఐఏఎస్ సెక్రటరీ సత్యనారాయణ, భీమశంకర్ జనరల్ మేనేజర్, అధికారులు, బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు రోడ్డు భద్రతా మిషన్ ప్రారంభం

**జిల్లా ఎస్పీ జగదీష్.**




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 37వ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఈ నెల 31 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ప్రమాద రహిత అనంతపురం లక్ష్యంగా ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా చేయడమే ఈ మిషన్ ఉద్దేశ్యం. జిల్లా పరిధిలో మొత్తం 34 ప్రమాదకర ప్రాంతాలు, 27 ప్రమాదాలకు ఆస్కారం ఉన్న రహదారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హెల్మెట్, సీట్?బెల్టు ధరించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగం, తప్పు దారి ప్రయాణం, వాహనాలను అడ్డంగా నిలిపివేయడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం వంటి అంశాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా గుర్తించారు. ప్రమాదకర మలుపులు, బ్లాక్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, జీబ్రా క్రాసింగులు, వేగ నియంత్రణ అడ్డాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోనున్నారు. అలాగే ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు తక్షణ వైద్య సహాయం అందేలా అంబులెన్స్ సేవలను మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారు. ప్రమాదాలపై సమాచారం సేకరించి, ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి శాశ్వత పరిష్కారాలు సూచించనున్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల దుష్పరిణామాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించడంతో పాటు "ఓ అక్క జాగ్రత్త... ఓ అన్న జాగ్రత్త" అనే అవగాహన గీతాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, రవాణా శాఖ, పంచాయతీరాజ్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యాసంస్థల యజమానులు, డ్రైవింగ్ శిక్షణ కేంద్రాల నిర్వాహకులు, పెట్రోలు బంకుల యజమానులు, వాహన విక్రయ కేంద్రాల నిర్వాహకులు, నగరపాలక సంస్థ అధికారులు, ఆర్టీసీ అధికారులు, యువ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాగుంటేనే రాష్ట్రం రాష్ట్రం బాగుంటుంది

- రైతుల సంక్షేమం కోసం మంత్రి సత్య కుమార్ ప్రత్యేక కృషి
- రైతు పొలానికి నీరు చేరాలన్నదే ప్రభుత్వ సంకల్పం
-- హరీష్ బాబు



**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** రైతుల సాగునీటి అవసరాలు ఎలాంటి అంతరాయం లేకుండా నెరవేరాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర వైద్య ఒ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇచ్చిన స్పష్టమైన ఆదేశాల మేరకు మంగళవారం గొల్లపల్లి వద్ద ఉన్న పీఏబీఆర్ కుడికాలువను హరీష్ బాబు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువలోని నీటి ప్రవాహ పరిస్థితి, కాలువ సామర్థ్యం, గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలు, నీటి వృథా, అక్రమంగా నీటి చౌర్యం జరిగే ప్రమాదాలపై స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం అనంతపురంలో హెచ్చెల్సీ నీటిపారుదల శాఖకుసంబంధించిన ఎస్?ఈ హెచ్చెల్సీ సుధాకర్, ఈఈ వెంకటేశ్వర్లు తదితర నీటిపారుదల శాఖ అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే సాగు సీజన్?కు అవసరమైన నీటి అందుబాటు, పంపిణీ విధానం, కాలువల నిర్వహణ, భద్రత, గస్తీ ఏర్పాటు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. పీఏబీఆర్ కుడికాలువ ద్వారా ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లోని చెరువులకు నీరు అందించే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పారదర్శకంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని హరీష్ బాబు స్పష్టం చేశారు. రైతులకు చివరి ఎకరం వరకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,..... రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఆలోచనతో మంత్రి సత్య కుమార్ యాదవ్ పనిచేస్తున్నారు. సాగునీటి విషయంలో చిన్న నిర్లక్ష్యం కూడా రైతుకు నష్టం కలిగిస్తుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, కాలువల పర్యవేక్షణ నుంచి నీటి పంపిణీ వరకు ప్రతిదీ నేరుగా మానిటరింగ్ చేస్తున్నారు. ఇది రైతుల పట్ల ఆయనకు ఉన్న నిజమైన నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు రాధాకృష్ణ, గంగాధర్ బాబు, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పోతుకుంట రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ మేవా క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ..



**అనంతపురం, మేజర్ న్యూస్** అనంతపురం ఏపీఎన్జీవో అసోసియేషన్ సంఘం కార్యాలయంలో ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆల్ మేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ మరియు రాష్ట్ర క్యాలెండర్లను అనంతపురం జిల్లా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సంఘం జిల్లా అధ్యక్షులు మాధవ్ ఆవిష్కరించారు. అంతకుముందు రాష్ట్రస్థాయి ఆల్ మేవా కార్యవర్గ సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశానికి రాష్ట్ర ఆల్ సేవ సహా అధ్యక్షుడు వై.ఫక్రుద్దీన్ అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షులు షేక్షావలి ప్రధాన కార్యదర్శి అహ్మద్
ఈ సందర్భంగా జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అలాగే ముస్లిం మైనారిటీ ఉద్యోగుల పదోన్నతుల అంశంలో ప్రత్యేక చొరవ తీసుకొని అర్హత కలిగిన వారికి అవకాశాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉద్యోగులకు ఒక డీఎన్ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆల్ మేవా సంఘం అధ్యక్షులు ఇమ్రాన్ మాట్లాడుతూ అన్ని జిల్లాలలో బియ్యం 15 సూత్రాల ఆర్థిక సూత్రాల పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజాద్ మాట్లాడుతూ జిల్లాలోని మైనార్టీ ఉద్యోగులు తమ సంఘంలో సభ్యులుగా చేరాలని ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ముస్లిం క్రైస్తవ సిక్కు జాయింట్ ఉద్యోగస్తుల అందరూ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. మైనార్టీ ఉద్యోగుల హక్కుల రక్షణ మరియు సంక్షేమమే తమ ధ్యేయమన్నారు. అనంతరం 2026 సంవత్సరం డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్షావలి ప్రధాన కార్యదర్శి ఫరూక్ అహ్మద్, ఆష్రాఫ్ అలీ, దౌల మహబూబ్ బాషా జిలాన్ అన్వర్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలి

**- నూతన ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ కు బిసిఆర్ దాస్ విజ్ఞప్తి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా... గ్రామాలలో.. స్మశాన వాటికలు లేనీ దళిత కాలనీలకు.. వెంటనే స్మశాన వాటికలు కేటాయించాలని జిల్లా ఇంచార్జ్ నూతన కలెక్టర్ విష్ణు చరణ్ ను ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీ ఆర్ దాస్ కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని ఇన్చార్జి కలెక్టర్ విష్ణు చరణ్ ను ఆయన చాంబర్లో బీసీ ఆర్ దాస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలోనీ అనేక గ్రామాలలో దళితులు చనిపోతే కనీసం పూడ్చుకోవడానికి స్థలం కూడా లేదని, జిల్లా పరిషత్ లెక్కల ప్రకారం 1098 గ్రామాల లో ఎస్సీ, ఎస్టీలు చనిపోతే .. గ్రామాలలో శవాలను పూడ్చుకోవడానికి.. అధికారుల అనుమతులు తీసుకొని పూడ్చుకోవాల్సి వస్తుందని, ఇప్పటివరకు 485 గ్రామాలలో.. 7 మంది జిల్లా జాయింట్ కలెక్టర్లు స్మశానాలకు స్థలాలు కేటాయించారని, ఇంకా 63 గ్రామాలలో స్మశానాలకు స్థలాలు కేటాయించాలని ఆయన ఇంచార్జ్ కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దబ్బల శ్రీరాములు, సూరి, శివ, దొడ్డప్ప, జేసీ శేఖర్, నాగమ్మ, శాంతి, తిప్పన్న, నాగరాజు, పెద్దలయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన ఆర్ సిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు

**- సభ్యత్వం అందజేసిన పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ( ఆర్ సిపి ) మహిళా అధ్యక్షురాలు షేక్ ఆరిఫా మంగళవారం నగరంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరి సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా షేక్ అరీఫా మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ రద్దు చేసిన ట్రిపుల్ తలాక్ చట్టంతో. ముస్లిం మహిళల జీవితాలు బాగుపడ్డాయని మైనారిటీ యువతి యువకుల విద్య , జీవన విధానం అభివృద్ధి చెందాలంటే అది బీజేపీ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యకులు సయ్యద్ ఇలియాజ్ అహ్మద్ , బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రామ్ ఆదిత్య పాల్గొన్నారు.




# విద్యార్థులు పట్టుదలతో దేనినైనా సాధించవచ్చు

**: డివైఈవో జాన్ రెడ్డప్ప**

**పులమతి పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు...**




**లేపాక్షి మేజర్ న్యూస్** :మండల పరిధిలో గల పులమతి పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెను గొండ డివైఈవో జాన్ రెడ్డప్ప పాల్గొన్నారు , ఈ కార్యక్రమం స్థానిక ప్రధానోపాధ్యాలు సుబ్బారావు అధ్యక్షతన జరిగింది , వారు మొదట పాఠశాలలో ఆర్చ్ ను ప్రారంభించారు , ఆ తర్వాత పాఠశాలలోని విద్యార్థులను ఉద్దేశించి డివైఈవో జాన్ రెడ్డప్ప మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో దేనినైనా సాధించవచ్చు అని తెలిపారు, మండలంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలపాలని ఆయన కోరారు, విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల లో కూడా రాణించాలన్నారు, ఆ తర్వాత ఉపాధ్యాయులు విద్యార్థుల చే సాంస్కృతి కార్యక్రమాలు , క్రీడలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది , ఈ పోటీల్లో గెలుపొందున విద్యార్థులకు డివైఈవో ప్రశంసించారు, ఆయనతోపాటు ఎంఈఓ లు నాగరాజు, కుళ్లాయప్ప లు కూడా పాల్గొన్నారు, పూర్వ విద్యార్థులైన సువర్ణ భారతి కరస్పాండెంట్ అనిల్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి పలు సూచనలు అందించారు, సిరివరం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ నరసింహమూర్తి, సర్పంచ్ అశ్వత్థ నారాయణ , విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత ప్రచారం ముసుగులో రౌడీయిజం తగదు

**- గ్రామస్థులపై పాస్టర్ల రౌడీయిజాన్ని ఖండించిన వీ హెచ్ పీ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛపై చట్టానికి లోబడి వ్యవ హరించాలి. అలా కాకుండా మత ప్రచారం పేరుతో గ్రామస్థులపై దాడి చేయడం, రౌడీయిజం చేయడం మానుకోవాలని, లేని పక్షంలో విశ్వహిందూ పరిషత్ గట్టిగా బుద్ధి చెబుతుందని వీహెచ్ పీ జిల్లా ఉపాధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్, రౌడీయిజానికి పాల్పడిన పాస్టర్లను హెచ్చరించారు. స్థానిక వీహెచ్పీ కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. కణేకల్లు మండలం ఆదిగాన పల్లి గ్రామస్తులపై మత ప్రచారానికి వెళ్లిన పాస్టర్లు చేసిన రౌడీయిజం, దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పేదరికాన్ని అడ్డుపెట్టుకుని మభ్యపెట్టి మత మార్పిడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని, అనుమతులు లేకుండా మత ప్రచారం చేయడం తగదని నచ్చచెప్పే ప్రయత్నం చేయడానికి యత్నించిన తిప్పారెడ్డి అనే వ్యక్తిని పాస్టర్ హరిక్రిష్ణ ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న వినోద్, మరో ఇద్దరు కలిసి నానా దుర్భాషలాడి, మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం, అడగడానికి నీవెవడివి? అంటూ బిగ్గరగా అరుస్తూ దాడులకు తెగబడి, రౌడీల్లా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అ ఈ కార్యక్రమంలో వీహెచ్ పీ ప్రధాన కార్యదర్శి మాదుగుండె మల్లికార్జున ఇతర వీహెచ్ పీ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 30 శాతం సీట్లు యువతకు కేటాయించాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు 30 శాతం సీట్లు యువతకు కేటాయించాలని ఆల్ ఇండియా యూత్ రిజర్వేషన్ ఫోరం జాతీయ అధ్యక్షులు నరేంద్ర ఆధ్వర్యంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, ఆహుడా చైర్మన్ టిసి వరుణ్, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ చట్టసభలు, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు.. యువతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ అధినేతల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో యువతకు 30 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, స్పష్టమైన కోటా విధానం ప్రకటించాలని, యూత్ పాలసీ కౌన్సిల్స్, యూత్ వింగ్స్ ను ఏర్పాటు చేయాలని, యువతకు రాజకీయ శిక్షణ, నాయకత్వ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని, మేనిఫెస్టోలలో యువతకు రాజకీయ ప్రాతినిధ్యం పై స్పష్టమైన హామీ ఇవ్వాలని, యూత్ పొలిటికల్ రిప్రజెంటేషన్ బిల్లును అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టాలని నరేంద్ర కోరారు.

# ప్రజా శాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించం

## బౌండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన రౌడీషీటర్‌పై కఠిన చర్యలు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా పోలీస్ శాఖ స్పష్టం చేసింది. బౌండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ నేరాలకు పాల్పడిన రౌడీషీటర్?పై పుట్లూరు పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. పుట్లూరు మండలం గరుగుచింతలపల్లి గ్రామానికి చెందిన మంజుల నవీన్?పై గతంలో రౌడీషీట్ నమోదు ఉంది. అతను 2014 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు మొత్తం పన్నెండు నేరాలకు పాల్పడ్డాడు. ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యల్లో పదే పదే పాల్గొంటుండటంతో 2023 సంవత్సరంలో అతనిపై నిర్బంధ చట్టం ప్రయోగించి జైలుకు తరలించారు. జైలు నుంచి విడుదలైన అనంతరం ముందస్తు చర్యల్లో భాగంగా సత్ప్రవర్తనతో ఉండాలనే ఉద్దేశంతో పుట్లూరు మండల తహశీల్దార్ ఎదుట బౌండోవర్ చేయించారు. ఆ సమయంలో అతను యాభై వేల రూపాయల ష్యూరిటీ బాండ్లు సమర్పించాడు. అయినప్పటికీ అతనిలో ఎలాంటి మార్పు రాలేదు. పాత పంథాను కొనసాగిస్తూ గత ఏడాది మరో రెండు నేరాలకు పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో అతనిపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పుట్లూరు సీఐ తహశీల్దార్?కు లేఖ రాశారు. లేఖ ఆధారంగా అధికారులు చర్యలు చేపట్టి మంజుల నవీన్ నుంచి బౌండోవర్ ష్యూరిటీ మొత్తాన్ని కట్టించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారి మాట్లాడుతూ, బౌండోవర్ నిబంధనలు ఉల్లంఘించి ప్రజా శాంతిని భంగం చేసే వ్యక్తులపై ఏ మాత్రం సహనం చూపబోమని హెచ్చరించారు. అరాచకాలు, నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అవసరమైతే చట్టంలోని గరిష్ట శిక్షలు కూడా అమలు చేస్తామని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే ప్రతి ఒక్కరిపై, అతను ఎవరు అయినా సరే, నిష్పక్షపాతంగా, కఠినంగా చర్యలు తప్పవని హెచ్చరిక జారీ చేశారు. ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజా శాంతిని భంగం చేసే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# నిబంధనలు పాటిద్దాం

## ప్రమాదాలను దూరం చేద్దాం

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను దూరం చేయవచ్చని పోలీసులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గుంతకల్ పట్టణంలోనే రూరల్ పోలీస్ స్టేషన్లో మంగళవారం రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, రూరల్ ఎస్సై బాలముని ప్రజలకు, వివిధ విభాగాల ప్రతినిధులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ.. జిల్లా పరిధిలో మొత్తం 34 బ్లాక్ స్పాట్స్, 27 ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. గత మూడు సంవత్సరాల గణాంకాల ప్రకారం 2025లో ప్రమాదాల సంఖ్య కొంత తగ్గినప్పటికీ, మృతులు మరియు క్షతగాత్రుల సంఖ్య ఆందోళనకరంగా ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అధిక వేగం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం,రాంగ్ సైడ్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగమని పేర్కొన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా




పాటించాలని ఆయన సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను తమ జీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని, ప్రతి ప్రయాణం సురక్షితంగా ఉండాలంటే నియమాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పిల్లలు, యువత ద్వారా ఈ అవగాహన ప్రతి కుటుంబానికి చేరాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ సిబ్బంది మరియు విద్యార్థులు స్కూల్, కాలేజ్ యాజమానులు, డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు, పెట్రోల్ పంప్ యజమానులు, వెహికల్ షోరూమ్ నిర్వాహకులు, ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు, షాపింగ్ మాల్స్ ప్రతినిధులు, యూత్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.






# పేదల స్థలాలపై అధికారుల కన్ను

## స్థలాలు ఇస్తారు... మౌలిక సదుపాయాలు మరుస్తారు

## నిర్మాణాలు చేపట్టలేదని స్థలాలు లాక్కుంటారు

## సిపిఐ మండల కార్యదర్శి గౌస్ పీరు

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణం నందు వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ సర్కిల్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ఇంటి స్థలాలు లబ్ధిదారులతో ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గౌస్ పీరు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు టౌన్ సర్వే నంబర్ 40.41లో అప్పటి తహసిల్దార్ ఇంటి స్థలం లేనిప్రతి పేదవానికి ప్రభుత్వం నుండి రెండు సెంట్లు స్థలము మరి ప్రభుత్వం నుండి పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసింది కానీ ఆ లేవుట్లలో మౌలిక వసతులు అంటే నీరు కరెంటు రోడ్లు ఇలాంటి సౌకర్యం కల్పించకుండా ఆ ప్రభుత్వం కనుమరుగయ్యింది అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పుడు ఆ ప్రభుత్వం కూడా మౌలిక వసతులు కల్పించలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన తర్వాత ఆయన ప్రతిపక్షంలో ఇచ్చిన హామీ మన రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా ఇంటి స్థలము మరి ఇల్లు నిర్మాణం లేదని ఉండకూడదని చెప్పినా జగన్మోహన్ రెడ్డి అధికారంలో చేపట్టగా గత ప్రభుత్వం ఇచ్చిన లేవుట్ల పైన అధికారులను ఉసగొలిపి ఆ లేవుట్లలో అధికారుల ద్వారా ఎంక్వయిరీ చేయించి అక్రమంగా ఆ లేవుట్లకు అధికారికంగా ఇచ్చిన పట్టాలను రద్దు అయిపోయాయని అధికారుల ద్వారా చెప్పించి పేదలకు భయాందోళనకు గురి చేసి వారికి ఇచ్చిన ఇంటి స్థలాలు లాక్కొని ఆయన ఇచ్చిన హామీని జగన్ కాలనీ పేరు పెట్టి వారు అనుచరులకు ఆ స్థలాలు కట్టి పెట్టడం జరిగిందన్నారు. అప్పట్లో వామపక్షాల ఆధ్వర్యంలో 41 సర్వే నంబర్లకు హైకోర్టు ద్వారా స్టే తెచ్చుకోవడం జరిగింది. ఆ లేవుట్లో 90శాతం నిర్మాణాలు పూర్తి అయిపోయాయి మిగతా 10శాతం ఖాళీగా ఉన్నాయి. అవి కూడా నిర్మాణాలు చేపడుతుంటే స్థానిక రెవిన్యూ అధికారులను ప్రస్తుత ప్రభుత్వం టిడిపి ఇచ్చిన హామీని గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు ఇచ్చే కార్యక్రమం శ్రీకారం చుట్టగా మల్ల ఈ ప్రభుత్వం ఎక్కడ కూడా ఇంటి స్థలాలు కోసం భూమి కొనుగోలు చేయకుండా అరకొర మిగిలి ఉన్న ఆ భూమిని అధికారుల ద్వారా లాక్కునే కార్యక్రమం చేస్తున్నారు. ఆ లేవుట్లలో అధికారికంగా దౌర్జన్యంగా అక్రమంగా బోర్డులు నాటడం చాలా బాధాకరం. కాబట్టి ఈ ప్రభుత్వానికి వామపక్షాల నుండి గట్టిగా హెచ్చరిస్తున్నాం. గతంలో ఇచ్చిన స్థలాలు జోలికి రాకుండా మీరు ఇచ్చిన హామీని ఇంటి స్థలాలు ఇవ్వాలంటే ప్రైవేట్ భూములు కొనుగోలు చేసి నిరుపేదలకు మూడు సెంట్లు ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున, మండల కార్యదర్శ్య గౌస్ పీర్, బషీర్ అహ్మాదు, ఎం తిప్పేస్వామి, హనుమేష్, అబిదాబి, బండ్ల చిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ మిత్రుడు రాజశేఖర్ మరణం.. బాధాకరం...

## ఆత్మీయ మిత్రునికి అశ్రునివాళి తెలిపిన ఎమ్మెల్యే..

## కొమ్మ రాజశేఖర్ స్వగ్రామంలో అంతక్రియలో పాల్గొననున్న ఎమ్మెల్యే



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : ఆత్మీయ మిత్రుడు కొమ్మ రాజశేఖర్ మరణ వార్త నన్ను కలిసివేసిందని, ఆయన మరణం మాకు తీరనిలోటని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ.. మాకు అత్యంత ఆప్తమిత్రుడు కొమ్మ రాజశేఖర్ ఇకలేరు అన్న వార్త విని జీర్ణించుకోలేకపోయామని, నిత్యం అందరితో ఆప్యాయంగా నవ్వుతూ పలకరించే వ్యక్తి ఇక లేరన్న వార్తను మమ్మల్ని కలిసివేసిందన్నారు. అలాంటి మిత్రుడు కి అశ్రునివాళి తెలుపుతున్నా మన్నారు. రేపు కొమ్మ రాజశేఖర్ స్వగ్రామంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు, ధర్మ తేజ అవినాష్, కొమ్మ రాజశేఖర్ అంత్యక్రియల్లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

# దర్గా హోన్నూరులో వైఎస్ఆర్సిపి నూతన కమిటీ ఎంపిక



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహళ్ మండలం దర్గా హోన్నూరు గ్రామంలో బొమ్మనహల్ మండల వైయస్సార్సిపి కన్వీనర్ ఆర్ రామాంజనేయులు, దర్గా హోన్నూరు ఎంపీటీసీ రామకృష్ణ, బొమ్మనహళ్ మండల యువజన విభాగ అధ్యక్షులు బడిగే వన్నూరు స్వామి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీలు మంగళవారం ఎంపిక చేశారు. యువజన విభాగం అధ్యక్షులు మొండి వన్నూరు స్వామి, రైతు విభాగం అధ్యక్షులు బడిగే శాంతి మూర్తి, విద్యార్థి విభాగం అధ్యక్షులు బండూరు వన్నెష్, బీసీ సెల్ అధ్యక్షులు ఆర్ నాగేంద్ర, ఎస్సీ సెల్ అధ్యక్షులు - సురేష్, సోషల్ మీడియా అధ్యక్షులు మోకా నాగరాజు, మహిళా విభాగం అధ్యక్షులు కొనకొండ్ల భారతిలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

## వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి - ఎస్ఐ శివ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం బెలుగుప్పలో విస్తృత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ఎస్సై శివా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, మద్యం తాగి వాహనాలు నడపరాదని, సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, రాష్ డ్రైవింగ్ ప్రాణానికి ముప్పని, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, వాహనాలలో పరిమతి మించి ప్యాసింజర్ ఎక్కించుకోకూడదన్నారు. స్థానిక వాహన దారుల కు, డ్రైవర్లకు ఎస్ఐ శివ అవగాహన కల్పించారు. అనంతరం వాహన దారుల కు హెచ్చరికలు తెలిపే బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ కు ఘన సన్మానం

## వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో సత్కరించిన సయ్యద్ బాబా ఫక్రుద్దీన్



అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ కు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారుల జాబితాలో ఉత్తమ అధికారిగా అవార్డును నగరంలోని పోలీసు పరేడ్ క్రీడా మైదానంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ విష్ణు చరణ్, జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నేపథ్యంలో ఆయనను మంగళవారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖకు చెందిన టౌన్ ఈ ఆర్ ఓ జె ఏ ఓ సయ్యద్ బాబా ఫక్రుద్దీన్ ఆయనకు ప్రత్యేకంగా వెంకటేశ్వర స్వామి జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ గా ఆయన అందిస్తున్న సేవలు ఎనలేని వని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేఏవో సయ్యద్ బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ మనందరి బాధ్యత

### ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదాల నియంత్రణ మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది తెలిపారు. మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయ ఆవరణలో ప్రజలకు జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత నియంత్రణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని, శిరస్త్రాణం ధరించకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని గుర్తు చేశారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. ఆటో చోదకులు మద్యం సేవించి వాహనం నడపరాదని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం తమ బాధ్యత అని చెప్పారు. ఎక్కడైనా ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే 108కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పాల్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ మారెప్పకు నివాళులర్పించిన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన మారెప్ప సోమవారం తెల్లవారుజామున స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి ఆయనకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన టిడిపి సీనియర్ నాయకులు అలాగే ఒకవైపు ఉపాధ్యాయుడు ఆయన ఎనలేని సేవలు అందించారు ఆయన ఒక కళాకారుడు మంచి విద్యా బోధన విద్యార్థులకు అందించి ఎంతో కృషిచేసి అందరికీ అందుబాటులో ఉంటూ ఆయన తోచినంత సేవాభావం చేశారు. మండలంలో ప్రతి విద్యార్థి ఆయన దగ్గర విద్యాబోధన అలాగే టిడిపికి మంచి మంచి సన్నిహిత నాయకుడు అలాగే టిడిపికి ఆయన ఎన్నో సేవలు అందించి ఆయన లేని లోటు తీరని బాధాకరమని టిడిపి పార్టీకి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొనియాడారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి మనోధైర్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివన్న, టిడిపి నాయకులు డీలర్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## విరుపసముద్రం రోడ్డు పనులు పరిశీలించిన

### సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్



అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 27: గత ప్రభుత్వంలో రహదారుల అభివృద్ధి విధాన లోపంతో విసిగిపోయిన అమరాపురం మండల ప్రజలకు ఊరట లభించింది. మండల కేంద్రం నుండి విరుపాసముద్రం వరకు రోడ్డు పనులు నిలిచిపోవడం ఆ ప్రాంత నాయకులకు సైతం ఓ సవాలుగా మారింది. ఏది ఏమైనప్పటికీ కూటమి ప్రభుత్వ నేతృత్వంలో మడకశిర నియోజకవర్గం అభివృద్ధి విధాన నిర్దేశులు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలో సవాలుగా మారిన విపసముద్రం వరకు ఉన్న రోడ్డు పనులు ప్రారంభమయ్యే విధంగా పట్టు వీడని విక్రమార్కులుగా సాధించిన ఘనత మండల నాయకుల కు దొక్కుతుంది. అలానే మంగళవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్ రోడ్డు పనులు ప్రారంభం విషయం తెలుసుకు అక్కడికి వెళ్లి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గత వైకాపా శ్రేణులు మరియు మాజీ ఎమ్మెల్యే వసూళ్లతో నిలిచిపోయిన అమరాపురం విరుపసముద్రం రోడ్డు పనులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం మూడు పాయింట్ ఐదు కోట్లు నిధులు మంజూరు చేసి పనులను సైతం ప్రారంభించడం చాలా హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ పనులు ప్రారంభించిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయుసి కార్యదర్శి మంజన్న, నాయకులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.





## రోడ్డు భద్రతపై కఠిన నిబంధనలు : ఎస్ఐ నాగ మధు

కనేకల్లు, మేజర్ న్యూస్ : ప్రజల రక్షణ ధ్యేయంగా ప్రమాదాలను అరికట్టేందుకు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రోడ్ సేఫ్టీ మిషన్ లో భాగంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు ప్రజలకు ఎస్ఐ నాగ మధు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. పెట్రోల్ బంకు యజమానులను టూవీలర్ షోరూం యజమానులను ప్రజలతో స్థానిక పోలీస్ స్టేషన్లో నిబంధనలను వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగమధు మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారుడు పెట్రోల్ బంకుకు పెట్రోల్ కోసం వెళ్ళినప్పుడు కంపల్సరిగా ద్విచక్ర వాహనదారుడు కి హెల్మెట్ ఉంటేనే పెట్రోల్ వెయ్యాలని యాజమాన్యులకు సూచించారు. గత మూడు సంవత్సరాలలో హెల్మెట్ లేకుండా వేయి మందికి పైగా మరణించారని. అలాగే పదహైదు వందలకు పైగా గాయాల పాలయ్యారని 300 కుటుంబాలు దెబ్బతిన్నాయి వీధిన పడ్డాయి అన్నారు. వీటికన్నిటికీ కారణం వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించకపోవడం కారణమన్నారు. రోడ్డు భద్రతపై ఎస్పీ నియమ నిబంధనలు కంపల్సరిగా పాటించాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఫోర్ వీలర్ వాహనదారుడు సీట్ బెల్ట్ కంపల్సరీగా పెట్టుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలని ఫోర్ వీలర్ ని నడపరాదన్నారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు అన్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి కంపల్సరిగా వాహనదారులు తమ వాహనాలను నడిపే నడిపేటప్పుడు రోడ్డు భద్రత నిబంధనలు కంపల్సరిగా పాటించవలనని తెలిపారు. అలా నిబంధనలు కి వ్యతిరేకంగా ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం

### వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం

### రబీలో పంట సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోండి





కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలంలోని ముల్కనూరు మరియు తిమ్మాపురం గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. పంట నమోదు ఆధారంగానే మద్దతు ధర మరియు ఇతర ప్రభుత్వ పథకాలు అందుతాయని రైతులకు సూచించడం జరిగింది. మరియు ఖరీఫ్ సీజన్ నందు కందులు సాగుచేసిన రైతులు మద్దతు ధర కొరకు రైతు సేవ కేంద్రాల్లో పేర్ల నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. రైతు విశిష్ట సంఖ్య (ఏపీఎఫ్ఆర్) నమోదు చేసుకొని రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. అలాగే క్షేత్ర సందర్శన చేసి వేరుశనగ పంటలో యాజమాన్య పద్ధతులను రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, ములగనూరు విఆర్వో మరియు రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్ సచిన్ రహర్



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ శిక్షణలో ఉన్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ రెండు వారాలపాటు మునిసిపల్ అంశాలపై శిక్షణ పొందనున్నారు. అందులో భాగంగా మంగళవారం ఆయన నగరపాలక సంస్థ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ బాలస్వామి అసిస్టెంట్ కలెక్టర్ కు సాదర స్వాగతం పలికి పూలకుండీని బహుకరించారు.



## ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 30,31, ఫిబ్రవరి 1 తేదీల్లో గుంటూరులో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలకు జిల్లాలోని రైతుల తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం రైతుసంఘం కార్యాలయంలో ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం బాల రంగయ్య మాట్లాడుతూ ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఆవరణలో వ్యవసాయ రంగ సమస్యలపై సదస్సులు, సెమినార్లు, ఎగ్జిబిషన్, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈ కార్యక్రమాల్లో అనేకమంది వ్యవసాయ రంగ నిపుణులు, మేధావులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సంజీవరెడ్డి, పోతలయ్య, ఈరప్ప, శివకుమార్, కరీం ,లక్ష్మణ్ కుమార్ ,జయమ్మ, కృష్ణ నారాయణ , మల్లి, రామక్రిష్ణ, హరి కుమార్, బాషా మాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కార గ్రహీత ఎంహెచ్ఓ నరసింహాకు ఘన సన్మానం



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ విష్ణు చేతుల మీదుగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ నరసింహ ఉత్తమ పురస్కార అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను జనన మరణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్ఓ ప్రవీణ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్లు బాబా, రామాంజి పెన్నోబులేసు రమాదేవి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## 30న చలో విజయవాడను
# విజయవంతం చేయండి

**– పోస్టర్ల విడుదలలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ 18 నెలల నిర్లక్ష్యపాలనతో లక్షల ఉద్యోగాల ఖాళీలు, హామీల మాయ తో యువత, ప్రజలు మోసపోయారని, నమస్యల పరిష్కారానికి పోరాట మార్గమే శరణ్యమని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కొట్రేష్ అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో నిరుద్యోగ రణభేరి కోసం ఈ నెల 30వ తేదీన చేపట్టిన "ఛలో విజయవాడ" కు సంబంధించిన పోస్టర్లను ఆయన మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల సమస్యలు తీవ్రమవుతున్నాయని, వాటి పరిష్కారం కోసం చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన యువత కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, తాలూకా అధ్యక్షులు కుమార్, కోశాధికారి నాగయ్య, నాయకులు శంకర్, సురేష్ తరుణ్, రమేష్, రాందాను, రాజు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం

**పరిగి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శాసనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై. శ్రీధర్ మూర్తి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినులు కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేశారు. ముఖ్య అతిథులుగా ఐకాన్ కాలేజీ ప్రిన్సిపాల్ భైర్సెట్టి, పీఈటీ కార్తీక్ ధోనీ ఫౌండేషన్ అధ్యక్షుడు నవీన్, భగత్ సేవా సమితి సభ్యులు, సజ్జరాయప్ప, బాలవికాస అధ్యక్షులు కీర్తన, రంగనాయకులు పాల్గొన్నారు. వారు నేర్పిన నృత్యాలు, కోలాటాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. పీడీ లోకేశ్వరి, అధ్యాపకులు డి. లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు లక్ష్మీపతి, పాండురంగప్ప, పూర్ణిమ, రోహిణి, షేక్షవాలి తదితర ఉపాధ్యాయులు ఈకార్యక్రమంలోపాల్గొన్నారు క్రీడల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

## మరుపురాని సన్నివేశం..
# జగనన్నతో ప్రయాణం



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్?మోహన్?రెడ్డితో తన ప్రయాణం మరుపురాని సన్నివేశమని ఆ పార్టీ మైనార్టీ విభాగం నగర ఉపాధ్యక్షులు మహ్మద్ అసిఫ్ పేర్కొన్నారు. మంగళవారం బెంగళూరు ఎయిర్?పోర్టు నుంచి గన్నవరం ఎయిర్?పోర్టు వరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్?తో కలిసి వైసీపీ నాయకులు ప్రయాణం చేశారు. అందులో భాగంగా మైనార్టీ నాయకులు మహ్మద్ ఆసిఫ్ అధినేతతో.. ప్రజా వ్యతిరేక పాలన గురించి.. 'అనంత'లో వైసీపీ నాయకులు, కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాలపై చర్చించారు. అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆసిఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు అధినేత వైఎస్ జగన్.. ఈసారి కష్టపడి పని చేయండి.. మళ్లీ అధికారంలోకి వద్దాం.. ప్రజా పాలన సాగిద్దాం.. ఆరాచక శక్తుల పీచమనుద్దాం.. అంటూ ఉత్సాహాన్నిచ్చినట్లు ఆసిఫ్ తెలిపారు.

# చందకచర్ల మరువపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**-- పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి తిమ్మప్ప.**
**-- రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు.**







మడకశిర రూరల్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల చందకచర్ల మరువపల్లి గ్రామాలలో మంగళవారం రోజు మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు పొలాలను సందర్శించి రైతుల పంటలను పరిశీలించారుద. క్షేత్ర పరిశీలనలో మొక్కజొన్న పంటలో లేట్ విల్ట్ వ్యాధి గుర్తించబడింది ఈ వ్యాధి లక్షణాలు మొక్కలు పూత దశ లేదా కంకి దశలో అకస్మాత్తుగా వాడిపోవడం ఆకులు పసుపు రంగులోకి మారి చివరకు ఎండిపోవడం కాండం లోపల భాగం గోధుమ రంగులో మారి చెడిన వాసన రావడం కింద భాగంలో పగుళ్ల ఏర్పడడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు అధికంగా యూరియా వినియోగం వల్ల మొక్కలు అధికంగా పచ్చగా పెరిగి కాండం మృదువుగా మారడం వేర్ల వ్యవస్థ బలహీనపడటం వ్యాధులు మరియు కీటకాలు ఎక్కువగా ఆశించడం పూత దశలో మొక్కలు వాడిపోవడం వంటి దుష్ప్రభావాలు ఏర్పడతాయని తెలిపారు అలాగే నేలలో పోషక సమతుల్యత దెబ్బతిని దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందన్నారు ఈ నేపథ్యంలో మొక్కజొన్న పంటకు పొటాష్ వినియోగం చాలా ముఖ్యమని పొటాష్ వాడకంతో మొక్కల కాండం బలంగా మారి వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని నీటి వినియోగ సామర్థ్యం మెరుగవుతుందని గింజల నాణ్యత మరియు బరువు పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా లేట్ విల్ట్ వంటి వ్యాధులను తట్టుకునే శక్తి పొటాష్ వలన పెరుగుతుందని పేర్కొన్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న పొలాల్లో అజాక్సిస్ట్రోబిన్ మందును1మిల్లీ లీటర్ లీటరు నీటికి కలిపి కాండం చుట్టూ డ్రెంచింగ్ లేదా స్ప్రే చేయాలని తెలిపారు అదేవిధంగా కార్బెండాజిమ్ లేదా థయోఫనేట్ మెథైల్ ఒక గ్రాము లీటరు నీటికి కలిపి వాడవచ్చని సూచించారు. విత్తనాలను ట్రైకోడెర్మా విరిడే లేదా ప్సూడోమోనాస్ ఫ్లోరసెన్స్ పది గ్రా కిలో విత్తనంతో శుద్ధి చేయడం అలాగే బాగా కుళ్లిన పశువుల ఎరువు లేదా కంపోస్టులో ట్రైకోడెర్మా కలిపి పొలంలో వేయడం ద్వారా నేలలోని హానికర శిలీంధ్రాలు తగ్గుతాయని తెలిపారు.

### పంటల మార్పిడిల ప్రాధాన్యత

ఒకే పొలంలో వరుసగా మెక్కజొన్న పంట వేయడం వల్ల నేలలో వ్యాధి కారక శిలీంధ్రాలు పెరుగుతాయని అందువల్ల పప్పుదినుసులు లేదా నూనెగింజ పంటలతో పంటల మార్పిడి చేయడం చాలా అవసరమని అధికారులు సూచించారు దీని వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడి లేట్ విల్ట్ వ్యాధి తీవ్రత తగ్గి దీర్ఘకాలంలో స్థిరమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు రైతులు సమతుల్య ఎరువుల వినియోగం పంటల మార్పిడి మరియు శాస్త్రీయ నియంత్రణ చర్యలు పాటిస్తే మెక్కజొన్న పంటలో లేట్ విల్ట్ వ్యాధి నష్టాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని వ్యవసాయ అధికారులు తెలియజేశారు.

## అవార్డు గ్రహీత ఉషారాణికి సత్కారం




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ద్వారా ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా ప్రశంసా పత్రం అందుకున్న ఉషారాణిని మంగళవారం స్థానిక పిహెచ్సి వైద్యులు సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్ర, డాక్టర్ శ్వేత మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు ఆదేశాలు, ప్రభుత్వం ప్రకటించే కార్యక్రమా లను సకాలంలో పూర్తి చేస్తూ 100శాతం ప్రగతి సాధించడానికి కృషిచేస్తూ... రోగుల పట్ల సేవాభావం కలిగి విధినిర్మాణ పట్ల నిబద్ధత చూపిన స్థానిక పిహెచ్సి ల్యాబ్ టెక్నీషియన్ ఉషారాణి సేవలను గుర్తించి ప్రభుత్వం డివిజన్ స్థాయిలో ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా ప్రశంసా పత్రం అందివ్వడం అభినందనీ యమని, భవిష్యత్తు లో తన సేవల ద్వారా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవా లని, వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది సరస్వతి, లలితమ్మ, వెంకటనారాయణ, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## పంపు హౌస్‌కు విద్యుత్తు సౌకర్యాన్ని పునరుద్ధరించాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్ట్ పంప్ హౌస్ లకు విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా సిఐటియు నాయకులతో కలసి వెంగళమ్మ చెరువు గ్రామంలోని పంప్ హౌస్ను సందర్శించారు. గత నాలుగు సంవత్సరాలుగా పంపు హౌస్ కి విద్యుత్ సరఫరా జరగడం లేదనీ, రోడ్డు విస్తరణలో భాగంగా పవర్ సప్లై కి ఆటంకం కలిగిందనీ, అప్పటినుండి విద్యుత్ సరఫరా నిలచిందని, రోడ్డు పనులు పూర్తి అయి సంవత్సరం గడిచినా నేటికీ విద్యుత్ అధికారులు పంప్ హౌస్ కి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించ లేదనీ, తాగునీటి ప్రాజెక్టుల పట్ల అశ్రద్ధ చూపకూడదని, వారు కోరారు. బోర్ వాటర్ లో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉండడం వలన ఆ నీరు ఆరోగ్యానికి మంచిది కాదని, బోర్ వాటర్ తాగడం వలన ప్రజలు రోగాల బారిన పడుచున్నారనీ, దీనివలన మండలంలో 39. గ్రామాలకు చెందిన ప్రజలు శ్రీ సత్యసాయి వాటర్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున వెంటనే పవర్ సప్లై ను పునరుద్ధరించాలని కోరారు. ఈ ఈ సందర్భంగా ఓబులు వెంట, సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, సీఐటీయు జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్, సత్యసాయి వాటర్ సప్లై యూనియన్ నాయకులు మధు, కార్మికులు, నాగేష్, హరిస్, నరేష్, సోముశేఖర్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ఎస్ టి యు ఎస్ ఎస్ సి
# స్టడీ మెటీరియల్ పంపిణీ



**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:-** హిందూపురం మండలం జిల్లా జడ్పీహెచ్ఎస్ స్కూల్, కోటిపి నందు విద్యార్థులకు, సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు ఎస్ టి యు హిందూపురం శాఖ, పూర్వ ఆర్థిక కమిటీ సభ్యుడు బి యన్ ప్రసాద్ రిటైర్డ్ ఉపాధ్యాయులు సహకారంతో ఎస్ టి యు రూపొందించిన ఎస్ఎస్ సి స్టడీ మెటీరియల్ ను ఉచితంగా పంపిణీ చేయడం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ పూర్వ ఆర్థిక కమిటీ సభ్యుడు రిటైర్డ్ ఉపాధ్యాయుడు బి,యన్ ప్రసాద్, ఉపాధ్యాయులు మధుసూధన్ రెడ్డి జగదీష్, శ్రీరామ్ నాయక్ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ హెడ్ మాస్టర్స్ వెంకటేశ్వలు మాట్లాడుతూ ఎస్ టి యు రూపొందించిన ఎస్ ఎస్ సి బుల్లెట్ స్టడీ మెటీరియల్ చాలా బాగుందని తప్పకుండా దీనిని సద్వినియోగం చేసుకొని పాఠశాలలో వంద కు వంద శాతం ఫలితాలు సాధించడానికి తప్పకుండా కృషి చేస్తామని తెలిపారు. సబ్జెక్ట్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ 30 సంవత్సరాలు అనుభవం కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులచే విద్యాశాఖ రూపొందించిన బ్లూ ప్రింట్ ప్రకారం 1 మార్కు,2 మార్కులు,4 మార్కులు,8 మార్కులు ప్రశ్నలు జవాబులు చాప్టర్ వైస్, సబ్జెక్ట్ వైస్ చాలా బాగుందని ఇది సి,డి గ్రేడ్ పిల్లలకు తప్పకుండా పాస్ కావడానికి మంచి అవకాశం అని అలాగే వందకు, వంద మార్కులు సాధించడానికి చాలా చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఎస్ టి యు రూపొందించి న ఎస్ ఎస్ సి బుల్లెట్ స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని పాఠశాలలో వంద శాతం ఫలితాలు సాధించడానికి తప్పకుండా కృషి చేస్తామని తెలిపారు. ఎస్ టి యు మెటీరియల్ విరాళం ఇచ్చిన దాత బిఎన్ ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



### ఆల్ ఇండియా పెంకాక్ సిలాట్

# పోటీలకు పురం విద్యార్థులు

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో మల్టీ పర్పస్ పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న ఆల్ ఇండియా పెంకాక్ సిలాట్ పోటీలకు పురం విద్యార్థులు ఎంపికయ్యారు, సీనియర్ విభాగంలో ఎన్ శ్రీహర్ష, కే ఖలీల్ ప్రీ జూనియర్ విభాగంలో కే మణితేజ, షఫీఉద్దీన్ లు ఎంపిక అయ్యారు,ఎంపికైన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో పిఏలు వీరయ్య, బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్, టిడిపి నాయకులు , టౌన్ ప్రెసిడెంట్ వెంకటేశులు, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ డైరెక్టర్ చంద్రమోహన్,రామాంజనేయులు తదితరులు అభినందిస్తూ పోటీలలో గెలుపొంది మంచి పేరు తేవాలని కోరారు, మరిన్ని పోటీలలో పాల్గొని విజయం సాధించి స్పోర్ట్స్ కోట ఉద్యోగాలకు ఎంపిక అవ్వడానికి ఇది మంచి అవకాశం అని అన్నారు, ఈ కార్యక్రమంలో పెంకాక్ సిలాట్ జిల్లా కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, ట్రెజరర్ రియాజ్ భాషా, కోచ్ ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు రఫీక్ అహ్మద్ విద్యార్థులను ఆశీస్సులను అందించారు.



## బాలయేసు డిగ్రీ కళాశాలలో ఉచిత సాఫ్ట్‌వేర్ శిక్షణ తరగతులు ప్రారంభం

హిందూపురం మేజర్ న్యూస్: - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ( ఏపీ ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో, ఇండో యూరో ప్రైవేట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సహకారంతో మంగళవారం స్థానిక బాలయేసు డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు వారం రోజుల పాటు ఉదయం నుండి సాయంత్రం వరకు పైథాన్ ప్రోగ్రామ్మింగ్ లాంగ్వేజ్? లో నిపుణుల ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల చైర్మన్ బలరామ రెడ్డి తెలిపారు. అదేవిధంగా మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కోసం త్వరలోనే సాఫ్ట్వేర్ స్కిల్స్, అమెజాన్ వెబ్ సర్వీస్, హార్డ్వేర్ & నెట్వర్కింగ్ కోర్సులను ప్రారంభించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారి ( డి ఎస్ డి ఓ) హరి కృష్ణ వెల్లడించారు. ప్రభుత్వ , ప్రైవేట్ సంస్థలు కల్పిస్తున్న ఇటువంటి ఉచిత శిక్షణ అవకాశాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని తమ కెరీర్‌ను మెరుగు పరుచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ జియా ఉల్లా కోరారు.

### సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన

# వైసిపి యువనేత జుబేర్

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: తాడేపల్లి వైయస్సార్సీపి ప్రధాన కార్యాలయంలోవైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని,ఎమ్మెల్సీ లీల అప్పిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హిందూపురం వైసీపీ యువనేత జుబేర్,ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణ రెడ్డి,లీలాఅప్పి రెడ్డిలకు పుష్ప గుచ్చాలు అందించారు,వైసీపీ యువనేతను వారు ఆప్యాయంగా పలకరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు జుబేర్ తెలిపారు, నాటి వైసిపి ప్రభుత్వంలోచేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ పార్టీని పటిష్టం చేయాలని తెలిపారు.



### వైఎస్సార్సీపీ కార్యకర్తల జోలికి వస్తే

# తాట తీస్తాం..

**జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి సైనికుల్లా పనిచేద్దాం**

**మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్**







గార్లదిన్నె మేజర్ న్యూస్: వైఎస్సార్సీపీ కార్యకర్తలను భయపెట్టాలని, వారి మనోధైర్యాన్ని దెబ్బతీయాలని కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను సహించేది లేదని మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ తీవ్ర హెచ్చరిక చేశారు. "వైఎస్సార్సీపీ శ్రేణుల జోలికి వస్తే తాట తీస్తాం. కార్యకర్తలకు పార్టీ అండగా ఎప్పటికీ నిలబడుతుంది" అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ అరాచక పాలన కొనసాగిస్తోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. గార్లదిన్నె మండలం మర్తాడు రోడ్డు సమీపంలోని ఎన్ కన్వెన్షన్ హాల్?లో సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో గార్లదిన్నె మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి పార్టీ (గ్రామ-వార్డు స్థాయి కమిటీల) సంస్థాగత నిర్మాణ కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అనంతపురం జిల్లా వైఎస్సార్?సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, తాడిపత్రి, ఉరవకొండ నియోజకవర్గాల సమన్వయకర్తలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, జిల్లా రైతు విభాగం జిల్ల సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యదర్శి వజ్రా భాస్కర్ రెడ్డి, వైఎస్సార్?సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.అనంతరం దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి, వైఎస్సార్సీపీ సింగనమల మండల కన్వీనర్ పూల ప్రసాద్ అకాల మరణానికి సంతాపం ప్రకటిస్తూ ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పవన్ డా. సాకే శైలజానాథ్ మాట్లాడుతూ... "పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి మనమందరం గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలి. గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకొని సైనికుల్లా జగన్ కోసం పనిచేద్దాం" అని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని వైసీపీ కార్యకర్తలను బెదిరింపులకు గురిచేస్తూ కాలయాపన చేస్తోందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జగన్?ను ముఖ్యమంత్రిగా చేసుకొని వైఎస్సార్సీపీ కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టిన ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని కూటమి నాయకులకు హెచ్చరించారు. నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడకుండా ధైర్యంగా పార్టీ కోసం పనిచేయాలని, సింగనమల నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ జెండా ఎగరవేసేలా గ్రామ గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. పార్టీ శ్రేణులకు గ్రామ స్థాయి కమిటీల నియామకంపై, పార్టీ బలోపేతంపై జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి దిశానిర్దేశం చేశారు. పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి వైఎస్సార్?సీపీ శ్రేణులు పార్టీ కోసం కృషి చేయాలని, కూటమి ప్రభుత్వం బెదిరింపులకు భయపడకుండా పని చేయాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మిమ్మల్ని ఎవరైతే ఇబ్బంది పెట్టి ఉంటారో వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదుర్కొని వైసిపి పార్టీని బలోపేతం చేసుకుంటూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, పార్లమెంటు పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, , నియోజకవర్గ పరిశీలకులు ఎల్.యం. మోహన్ రెడ్డి, పార్టీ సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యదర్శి వజ్రా భాస్కర్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## యువగళం పాదయాత్ర పెద్ద గేమ్ చేంజర్

## తెలుగుదేశం పార్టీ విజయానికి తొలి అడుగు రోజు




గుడిబండ మేజర్ న్యూస్: యువగళం పాదయాత్రలో జనవరి 27న మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యువ నాయకుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర లో నేరుగా నిరుద్యోగులు రైతులు మహిళలు చేనేత కార్మికులు గీత కార్మికులు ప్రజల దగ్గరకు వెళ్లి అన్ని సమస్యలను విని తెలుసుకొని దానిపై ప్రభుత్వం రాబోయే కాలంలో మేము ఎలా ఏర్పాటు చేయాలి సమస్యల దృష్టిలో ఉంచుకొని " సూపర్ సిక్స్ ను ప్రకటించింది" తెలుగుదేశం పార్టీ విజయానికి యువగళం పాదయాత్ర ఎంతో కీలక పాత్ర వహించింది ,ఈ సందర్భంగా యువగళం పాదయాత్ర గురించి గుర్తు చేస్తూ రాష్ట్ర డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ,మరియు మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడు కొంకల్లు డాక్టర్ కృష్ణమూర్తి యువగళం పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు మండల కన్వీనర్లు కార్యకర్తలు, నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అన్ని వర్గాలకు నాయకులకు యువగళం పాదయాత్రలో విజయానికి దోహదపడిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నాగిరెడ్డిపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం..



కూడేరు మేజర్ న్యూస్:- కూడేరు మండల పరిధిలోని ఇప్పేరు గ్రామపంచాయతీ రెవెన్యూ గ్రామాల పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామం యందు మంగళవారం మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఆధ్వర్యంలో రైతులు రైతు కూలీలతో కలిసి పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు రబీ పంట సాగు లో మెలకువలు గురించి తెలియచేయడం జరిగినది.సూక్ష్మ పోషకాలు మరియు పంట సాగులో వాటి వినియోగ ప్రాముఖ్యత గురించి తెలియజేసారు. వేరుశనగలో సూక్ష్మ పోషకాలు అయిన జిప్సం వాడుకోవాలని రైతులకు తెలియజేశారు. అపఫర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనితెలియజేయడం జరిగింది.అపఫర్ ఇంకా చేసుకోని రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బంది దగ్గరకు వెళ్లి అప్డే చేయించుకోవాలి అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవో శుభకర్, గ్రామ ఉద్యాన సహాయకులు రాజకుమార్, గ్రామ రైతులు, రైతు కూలీలుపాల్గొన్నారు.



## తిరువీధుల్లో విహరించిన శ్రీవారు

కదిరి అర్బన్, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి మంగళవారం సాయంత్రం మధ్య నవమి సందర్భంగా తిరుమాడ వీధులలో ఉత్సవాన్ని నిర్వహి చారు. సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని వివిధ పుష్పాలతో అలంకర ఀ గావించి విహరింప చేశారు. స్వామివారిని భక్తులు దర్శించుకోవడం జరిగింది.



## ఉత్తమ సిఆర్ఎంటిగా అవార్డు అందుకున్న నాగరాజు

అమడగూరు, మేజర్ న్యూస్: స్థానిక మండల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సిఆర్ఎంటిగా విధులు నిర్వహిస్తూ.. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సిఆర్ఎంటిగా నాగరాజు ఎంపికై ప్రశంసాపత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. అందులో భాగంగా పుట్టపర్తి నందు ఆర్డీవో సువర్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేయడం జరిగింది. అందులో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు రమణా రెడ్డి, ఎంఈఓలు జిలాన్, సంపూర్ణ, ఎం ఐఎస్ రాధిక,పాఠశాల బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది ఎం ఐ ఎస్ రాధిక, మెసెంజర్ మునికృష్ణ సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.

### దశల వారి పోరాటాలకు

# సిద్ధం కండి

కదిరిఅర్బన్, మేజర్ న్యూస్: విద్యారంగ ఉపాధ్యాయ ఆర్థిక సమస్యల పరిష్కారంకోసం దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలని జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులు యాదవ్ తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నందు ఎస్టియు ఉద్యమ కార్యాచరణ కరప త్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల వేళ మేనిఫెస్టో సాక్షిగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు కు అనేక రకాల హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా నాటి హామీలను నెరవేర్చడంలో మీనమేషాలు లెక్కించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పిఆర్సి రెండన్న సంవత్సరాలు అవసరమవుతున్న 12వ పిఆర్సి కమిటీని నియమించక పోవడం అన్యాయమన్నారు. వెంటనే పిఆర్సి కమిటీని నియమించి 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న నాలుగు డిఎ లను వెంటనే ప్రకటిం చాలని, గత పిఆర్సి,డిఎ, సరెండర్ లీవ్ బకాయిలను మంజూ రుకు చొరవ చూపా లని డిమాండ్ చేశారు. సిపిఎస్ జిపిఎస్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని తీసుకొ స్తామని ఎన్నికల హామీగా ఇచ్చి ఉన్నారని, ఇచ్చిన మాట ప్రకారం మెరుగైన పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం దశల వారి ఉద్యమ కార్యాచ రణలో భాగంగా జనవరి 30న అన్ని మండల కేంద్రాలలో తహసీల్దార్ కి వినతి పత్రాలు సమర్పిం చడం, ఫిబ్రవరి 10న జిల్లా కలెక్టర్ కార్యా లయం వద్ద ధర్నా నిర్వహించడం, ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు జవహర్, దొడ్డం రవీంద్రనాథ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మీ ప్రసాద్, జాఫర్ హుస్సేన్, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, అంజనేయులు, వేణుగోపాల్, కార్యదర్శులు వీర మహేశ్వర, ఎన్ఎన్ ప్రసాద్, కదిరి మండల అధ్యక్షులు శంకర్ నాయక్, రామాం జులు, చంద్రమౌళి రాజు, హరి ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు, చెన్నకేశవులు, జయరాం, సుకుమార్, రవి నాయక్ ,షబ్బీర్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.






### అనాధ ఆశ్రమం విద్యార్థులతో

## సుహాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

తనకల్లు,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కనసానివారిపల్లికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్ఆర్సిపి నాయకుడు ఎంజి రెడ్డి కుమారుడు సుహాస్ రెడ్డి జన్మదినాన్ని కదిరి మాధవ గురు కులంలో కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా అనాథాశ్రమం లో నివసిస్తున్న 50 మంది విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి సేవాభావాన్నిచాటుకున్నారు. విద్యార్థులతో కేక్ కట్ చేసిన సుహాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. సేవా,సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న ఎంజి రెడ్డి స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు హరినాథ్ రెడ్డి, సమరసింహారెడ్డి, రూపరెడ్డి, ఇషాంత్ రెడ్డి, నికిలేశ్ రెడ్డి, మహమ్మద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి.. సిఐటియు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని ఆశావర్కర్స్ అందరూ పాల్గొంటామని తెలియజేస్తూ ఈరోజు డీ యం ఉ హెచ్ ఓ డాక్టర్ ఫైరోజ్ బేగం కి ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి .సాంబశివ, జిల్లా కోశాధికారి రమాదేవి, జిల్లా కార్యదర్శులు అంజినమ్మ, చెన్న కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశాలను కార్మికులుగా గుర్తించి, కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ ని ఆశాలుగా మార్పుచేయాలని, ఒప్పంద జీఓలు విడుదలచేయాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్స్ సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12 న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్స్ అందరూ పాల్గొంటారని తెలియజేయుట గురించి కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగసంస్థలు పరిరక్షించాలని, ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని, ఒప్పంద జీఓలు విడుదలచేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని కోరుతున్నామని తెలిపారు .గత 20 సంవత్సరాలుగా పేదప్రజలకు ఆరోగ్యసేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి కార్మికులుగా గుర్తించాలని ఇతరసౌకర్యాలను కల్పించాలని కోరుతున్నాము. నియామకాలు ప్రభుత్వమేచేపట్టాలని కోరుతున్నాము. విధినిర్వహణలో ప్రమాదవశాత్తు మరియు అనారోగ్యంతో ఆశావర్కర్లు అర్ధాంతరంగా చనిపోతున్నారు. ప్రభుత్వం ఆశావర్కర్లు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాము. ఏజెన్సీలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయాలని కోరుతున్నాము. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కేంద్ర కార్మికసంఘాల పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12 జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశావర్కర్స్ అందరూపాల్గొనాలని యూనియన్ రాష్ట్రకమిటీ నిర్ణయించింది. జిల్లాలో ఉన్న ఆశా వర్కర్స్ , ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలనివారు కోరారు.



### బ్యాంకు ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు

## మద్దతు ప్రకటించిన సిఐటియు

కదిరి టౌన్, మేజర్ న్యూస్: బ్యాంకింగ్ వ్యవస్థలో ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని మంగళవారం పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ వద్ద సమ్మె చేపట్టిన బ్యాంక్ ఉద్యోగులకు సీఐటీ యూ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్ నరసింహులు మాట్లాడుతూ బ్యాంకింగ్ వ్యాపారం ఆన్లైన్ కు మారడంతో ఉద్యోగులపై పని భారం, ఒత్తిడి పెరిగిందన్నారు. రిజర్వ్ బ్యాంకు, ఎల్ఐసి ఇతర ఫైనాన్స్ సంస్థలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వారానికి ఐదు రోజుల పని ఎప్పటి నుండో ఉన్నప్పటికీ బ్యాంకు ఉద్యోగులకు అమలు చేయకపోవడాన్ని ఖండించారు. తక్షణ మే బ్యాంకు ఉద్యోగులకు ఐదు రోజుల పని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంబ్యాంకులను విలీనం చేసి ప్రైవేటు కరించేందుకు ముందుకు పోతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి న నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12 తేదీన జరుగు తున్న సార్వత్రిక సమ్మెలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులతో సిఐటియు నాయకులు బాబ్జాన్, ముస్తాక్, జగన్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### అవార్డు గ్రహీతలకు రేషన్ డీలర్లు

## తెదేపా నాయకులు సన్మానం

నల్లమాడ, మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా నల్లమాడ మండల తహసీల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి, వీఆర్వో గంగాధర జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. వారిని మంగళవారం మండల చౌక ధాన్య డిపో డీలర్ల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం పూల మాలలు వేసి, దృశ్యాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీలర్ల



సంఘం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, తెలుగు అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, మండలంలో ఉన్న డీలర్ల తెదేపా నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న తహశీల్దారు మనోజ్ కుమార్ రెడ్డి, వీఆర్వో గంగాధరలు విధి నిర్వహణలో ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కార మార్గంలో ముందుండడంతోనే జిల్లా అధికారులు గుర్తించి ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొంది ఉన్నత పదవులు సాధించా లని ఆకాంక్షించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ బుటి నాగ భూషణం నాయుడు, తెదేపా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్ల దేశాయి మంజునాథ్ రెడ్డి, టి చంద్రశేఖర్ రెడ్డి, చిదంబర రెడ్డి, చంద్రారెడ్డి, హరి, వెంకట్రామిరెడ్డి, జయరాం నాయక్, కృష్ణ, బయారెడ్డి, సుబ్బరాయుడు, బిజెపి నాయకులు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

### సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరా రెడ్డి

## పాదయాత్ర విజయవంతం చేయండి

**– డిసిసి అధ్యక్షులు కె ఎస్ షానవాజ్**



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ మూలాలను చెరిపే ప్రయత్నం జరుగుతోందని, నేటి యువతకు సమా జానికి మహాత్మా గాంధీ యొక్క సిద్ధాంతాలు ఆశయాలను తెలియజేయాలనే ఉద్దేశంతో 28 , 29 త 30 తేదీల్లో సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి మహాత్మా గాంధీ సందేశ పాదయాత్రను చేపడుతున్నట్లు డిసిసి అధ్యక్షులు కే ఎస్ శానవాజ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాదయాత్ర జనవరి 28 ఉదయం 9 గంటలకు నీలకంఠాపురం గ్రామం నుండి ప్రారంభమై జనవరి 30వ తేదీ హిందూపురం గాంధీ చౌక్ వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహాత్మా గాంధీ అభిమానులు, లౌకిక వాదులందరు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కరెంటు షాక్ సర్క్యూట్ నుండి అగ్నికి ఆహుతి అయిన ఆవు దూడ పశుగ్రాశం వ్యవసాయ పనిముట్లు..

**మూడు లక్షల పైగా ఆస్తి నష్టం: రైతు కురుబ చిన్నబొజ్జన్న అధికారులు ప్రజాప్రతినిధులు నష్టపరిహారం కొరకు వేడుకోలు..**





**కూడేరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామం నందు మంగళవారం అగ్నికి ఆహుతై దాదాపు మూడు లక్షల పైగా ఆస్తి నష్టం జరిగినట్లు రైతు చిన్న బొజ్జన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు జరిగిన సంఘటన బట్టి మాట్లాడుతూ ఇంటి నుండి పసుల పాకాన కొట్టం లోకి కరెంటు బలుపు రాత్రి సమయంలో చీకటిలో వెలుతురు కోసం తీసుకోవడం జరిగిందని. షాక్ సెక్యూరిటీ వలన వైర్లు అర్థాయ్ అగ్గి మెలికల పడి అంటుకుంటుంది అని తెలియజేశారు. ఆవు, దూడ పశువుల మేత, వ్యవసాయ సామాగ్రి పనిముట్లు మోటార్ పైపులు అగ్నికి ఆహుతయాయని బోరమని దుఃఖ రసంలో మునిగిపోయారు ఆవు ఖరీదు ?80,000 అని లక్ష రూపాయల పైగా మోటార్ పైపులు అన్ని ఖాళీ బూడిది అయ్యాయని. అనంతపురం నుండి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పి వేశారని అన్నారు. ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని రైతు ప్రార్థించారు. మంటలును చూసిన బుజ్జన్న కుమారుడు విజయ్ భాస్కర్ హుటాహుటిన అక్కడికి వెళ్లి నాలుగు పశువులను అగ్ని నుండి తప్పించడానికి పోయి ఆయన కూడా అగ్నికి గాయాలు కావడం జరిగినట్లు తెలిపారు. కావున ఆ గ్రామ ప్రజలు రైతు బొజ్జన్నను ఆదుకోవాలని కోరుతున్నారు..

# ఉత్తమ పురస్కార గ్రహీత ఎంహెచ్ఓ నరసింహాకు ఘన సన్మానం



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ విష్ణు చేతుల మీదుగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ నరసింహ ఉత్తమ పురస్కార అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను జనన మరణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్ఓ ప్రవీణ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్లు బాబా, రామాంజి పెన్నోబులేసు రమాదేవి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దుకై ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

## మున్సిపల్ కమీషనర్‌కు సమ్మె నోటీసులు ఇచ్చిన సీఐటీయూ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె చేపట్టినట్లు సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మున్సిపల్ కార్మికులతో కలిసి మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డికి సమ్మె నోటీసును అందజేశారు. అలాగే సమ్మెకు అనుమతి ఇవ్వాలని పోలీస్ స్టేషన్ లో కూడా వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగరాజు, మధు, రాము, తిప్పేస్వామి, మల్లేష్, ఆదిలక్ష్మి సిద్ధ, ఎర్రిస్వామి, విజయ్ తో పాటు కార్మికులు పాల్గొన్నారు.









# ఉత్తమ అధికారులుగా అవార్డు అందుకున్న సీఐ,సీడీపీఓ,ఏపీఓ

**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని శింగనమల మండలంలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు అధికారులకు ఉత్తమ అధికారులుగా అవార్డు వరించింది.వారిలో శింగనమల సీఐగా విధులు నిర్వహిస్తున్న కౌలుట్లయ్య ఉత్తమ పోలీస్ అధికారిగా ఉత్తమ అవార్డును అందుకున్నారు.అదేవిధంగా శింగనమల సీడీపీఓ గా పనిచేస్తున్న చల్లా లలిత ఉత్తమ సీడీపీఓ అధికారిణిగా ఉత్తమ అవార్డును అందుకున్నారు.మండల ఏపీఓ గా పనిచేస్తున్న భాగ్యలక్ష్మి ఉత్తమ ఏపీఓగా అవార్డును అందుకున్నారు.అనంతపురం జిల్లా కేంద్రంలోని పోలీస్ పేరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో సీఐ కౌలుట్లయ్యకు ఇంఛార్జ్ జిల్లా కలెక్టర్ విష్ణు చరణ్,జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా అవార్డులను అందుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉత్తమ అఅవార్డుతో మాకు మరింత బాధ్యత పెరిగిందని, రాబోయే రోజులలో మరింత శ్రమించి, మా విధులను అందరి సహకారంతో మరింత బాధ్యతతో నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు

**జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం రూరల్ పరిధిలో పెట్రోల్ బంక యజమానులతోనూ విద్యార్థులతోనూ ఆటో డ్రైవర్లతోనూ సోదరులు పరిధిలో ఉన్నవారికి ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం కల్పించారు రూరల్ సిఐ శేఖర్ ఎస్ఐ రాంబాబు హెల్మెట్ లేకపోతే పెట్రోల్ బంకుల్లో పెట్రోలు పోయారని అవగాహన కల్పించారు ప్రజల భద్రత ధ్యేయంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు అందులో భాగంగా అనంతపురం జిల్లా వ్యాప్తంగా, అనంతపురం జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు ఉద్యమంలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు ఐదు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత మిషన్?లో భాగంగా విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో అవగాహన ర్యాలీలు, ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యతపై వివరించి, పాంప్లెట్ల ద్వారా జాగ్రత్తలు తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్టు వినియోగం తప్పనిసరి అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేశారు.విద్యాసంస్థలు, బస్సు నిలయాలు, మార్కెట్ ప్రాంతాలలో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, యువతతో పాటు సామాన్య ప్రజలను చైతన్యపరిచారు. మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో ప్రయాణం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్ల వల్ల జరిగే ప్రాణ నష్టం, ఆర్థిక నష్టాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత అనేది ఒక్క పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రజల సహకారం ఎంతో కీలకమని వారు తెలిపారు.రోడ్డు భద్రత మిషన్ ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన మార్పు తీసుకురావడమే లక్ష్యంగా, భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తామని పోలీసులు వెల్లడించారు.



# ఆఫీస్ గోడలు దాటి ప్రజల గుండెల్లోకి చైర్మన్

**-ఫైళ్ళకన్నా,ఫీల్డ్ కే ప్రాధాన్యం- ప్రజల వద్దకే చైర్మన్ - తలారి గౌతమి సోముశేఖర్**



**కళ్యాణదుర్గం, టౌన్ మేజర్ న్యూస్:-** పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు మున్సిపల్ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. స్థానిక శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్?పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ మున్సిపల్ కమిషనర్ శ్రీ వంశీకృష్ణ గురువారం ఉదయం 24వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. ?వార్డులోని ప్రతి వీధిని సందర్శించిన చైర్?పర్సన్, స్థానిక ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రధానంగా ఈ క్రింది సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, మంచినీటి సరఫరాలో ఎదురవుతున్న ఆటంకాలు, వార్డులో వెలుగులు నింపేలా వీధి దీపాల ఏర్పాటు, వంటి అంశాలు కారుల దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. ?ఈ సందర్భంగా చైర్?పర్సన్ తలారి గౌతమి సోము శేఖర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు లక్ష్యమని పేర్కొన్నారు. వార్డులో గుర్తించిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్?లో ఉన్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ?ఈ కార్యక్రమం లో వార్డ్ మాజీ కౌన్సిలర్ కొలపురప్ప, మాదినేని మురళి, ఇటుకల రామాంజనేయులు, ప్రసాద్, నరసయ్య (జనసేన), చంద్రప్ప, సిద్దప్ప, సోపియా, డీలర్ శీన, చంద్రశేఖర్, రంగనాథ్, రుహుల్ల , చాంద్ మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.2



# కబ్జాదారులకు అండగా నిలుస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సామాన్యులకు అండగా ఉంటామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం కబ్జాదారుల పక్షాన నిలబడటం శోచనీయమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ మండిపడ్డారు. గార్లదిన్నె మండలం పెనకచెర్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు షేక్షావలికి కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చినా, భూమిని అప్పగించకుండా వేధిస్తున్న అధికారుల తీరుకు నిరసనగా కలెక్టరేట్ వద్ద చేపట్టిన రిలే దీక్ష మంగళవారం రెండో రోజు కొనసాగింది. రామప్ప నాయక్ మాట్లాడుతూ ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వంలో, ఒక దివ్యాంగుడు తన భూమి కోసం కలెక్టరేట్ ముంగిట దీక్ష చేస్తుంటే పట్టించుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. తక్షణమే గార్లదిన్నె రెవిన్యూ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ జిల్లా కో-కన్వీనర్ నారాయణ, మహిళా అధ్యక్షురాలు మైమన, ఉరవకొండ మండల అధ్యక్షులు అనిఫ్, ధర్మవరం మండల అధ్యక్షులు అమ్రేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బంధం రమేష్, గుంతకల్ మండల అధ్యక్షులు రోషన్ మరియు ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.